VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 286 విశాఖపట్నం, 6 సెప్టెంబరు 2022 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

దేవ్యాపంగా 14,500 పీఎం స్కూల్స్

న్యూఢిల్లీ: జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా దేశంలోని విద్యార్థులకు ప్రధానమంత్రి అద్భుతమైన కానుకను ప్రకటించారు. వివిధ రాష్ట్రాలలో కేంద్ర/రాష్ట్ర/కేంద్రపాలిత ప్రభుత్వ పాఠశాలలలో 14,500 పాఠశాలలను ఎంపిక చేసి ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తారు. అత్యాధునిక సౌకర్యాలతో ఈ పాఠశాలలు విద్యార్థులకు అనితర సాధ్యమైన విద్యను అందించనున్నాయి.

సీఎం అధ్యక్షతన ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ బోర్డ్ సమావేశం

తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ బోర్డ్(ఎస్‌పీఏ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోకి మరిన్ని పెట్టుబడులకి ఎస్‌పీఏ ఆమోదం తెలిపింది.

వైఎస్సార్ జిల్లా కొప్పర్తిలో కాసిన్ ఇ-మొబిలిటీ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. రూ. 386.23 కోట్లను కంపెనీ పెట్టుబడిగా పెట్టనున్నది. ఇందులో భాగంగా ఎలక్ట్రిక్ బస్సుల తయారీకోసం రూ. 286.23 కోట్లు, ఛార్జింగ్ మౌలిక సదుపాయాలకోసం రూ.100 కోట్ల పెట్టుబడి. తొలివిడతలో అత్యాధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని వేయి ఎలక్ట్రిక్ బస్సులు తయారుచేయాలని లక్ష్యం. 1200 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు కల్పించనున్నారు.

కాకినాడ ఎస్ఈజెడ్‌లో లైఫ్‌జ్ ఫార్మా యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. లైఫ్‌జ్ ఫార్మా మొత్తంగా రూ.1900 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీంతో 2వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు కల్పించనున్నారు. ఏప్రిల్ 2024 నాటికి కంపెనీ ఏర్పాటు పూర్తయేలాగా లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏపీఐ డ్రగ్ తయారీలో వైనా దిగుమతులపై ఆధారపడకుండా.. స్వయం సమృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు. పరిశ్రమ కోసం ఇప్పటికే 236.37 ఎకరాలను కంపెనీ సేకరించింది.

మెటలార్జికల్ గ్రేడ్ సిలికాన్, పాలీ సిలికాన్, ఫ్లోట్, రోల్డ్ గ్లాసెస్ తదితర వాటి తయారీ కోసం పరిశ్రమతోపాటు సోలార్ విద్యుత్ ప్రాజెక్టును ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేయనుంది. ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ మూడు విడతల్లో మొత్తంగా రూ.43,143 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ కంపెనీ ద్వారా 11,500 మందికి ప్రత్యక్షంగా, 11 వేలమందికి పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. నెల్లూరు జిల్లా రామాయపట్నం వద్ద 5,147 ఎకరాల్లో తయారీ పరిశ్రమ, దీంతోపాటు 50 గిగావాట్లు, 10 గిగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టులను నెలకొల్పనున్నారు.

కృష్ణా జిల్లా మల్లవల్లిలో అవిశా ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ మెగా ఫుడ్‌పార్క్‌ను ఏర్పాటు చేయనుంది. అవిశా ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 150 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో, 2500 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభించనున్నాయి. దీని కోసం 11.64 ఎకరాల భూమి కేటాయింపు. 2023 మార్చి నాటికి పూర్తిచేసేందుకు ప్రణాళికలు. వైఎస్సార్ జిల్లా పైడిపాలెం వద్ద పంప్డ్ స్టోర్జ్, సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టులను ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేయనుంది. 7,200 మెగావాట్ల కరెంటు ఉత్పత్తి కోసం రూ.33,033కోట్లు ఖర్చు చేయనుంది. పైడిపాలెం ఈస్ట్ 1200 మెగావాట్లు, నార్త్ 1000 మెగావాట్లు, 3500 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు, 1500 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనున్నారు. దీంతో 7,200 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. డిసెంబర్ 2028 నాటికి పూర్తిచేయాలని లక్ష్యం.

కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టులను ఏపీఎం గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేయనుంది. రూ. 5వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. వేయి మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభించనున్నాయి. 700 మెగావాట్ల సోలార్, 300 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టులను కంపెనీ ఏర్పాటు చేయనుంది. మార్చి 2025 నాటికి ప్రాజెక్టుల

(మిగతా 2లో)

వీఎంఆర్‌డీఏలో ఘనంగా గురు పూజోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): డా. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు వీఎంఆర్‌డిఎ బాలల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా పలువురు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం గావించారు. ఈ కార్యక్రమానికి నగర మేయరు,గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ జె. సుబద్ర , జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్, ఎమ్మెల్సీలు పండుల రవీంద్ర బాబు, వరుదు కళ్యాణి, వి. ఎం ఆర్ డి ఎ ఛైర్ పర్సన్ అక్కరమాని విజయ నిర్మల, పలు కార్పొరేషన్ ఛైర్మన్ లు, ఛైర్ పర్సన్ లు, జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్ పలువురు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ సందర్భముగా జిల్లా కలక్టరు డా. ఎ. మల్లికార్జున మాట్లాడుతూ డా. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం జరుపుకోవడం సంతోషంగాఉందని అన్నారు. గురు పూజోత్సవం సందర్భముగా ఉపాధ్యాయులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరికి మొదటి గురువులు తల్లి దండ్రులు అన్నారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణ ఎన్నో రంగాలలో ప్రతిభను చూపారని, తత్వవేత్త, ఉపాధ్యాయుడు, ఉపరాష్ట్రపతి ఇలా ఎన్నో ఉన్నత మైన పదవులను అలంకరించారు. అన్నింటిలో వారికి అత్యంత ఇష్టమైనది, సంతృప్తి ఇచ్చినది ఉపాధ్యాయ వృత్తి అని తెలిపారన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఏదో ఒక సమయంలో ఉపాధ్యాయుడి పాత్ర పోషిస్తారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అత్యధికంగా నిధులు సు కేటాయించారన్నారు. నాడు నేడు క్రింద పాఠశాల భవనాల ను, మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించడం జరిగిందన్నారు. విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు ఇంకా కృషి చేసి జిల్లాలో విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. నగర మేయరు గొలగాని హరి వేంకట కుమారి మాట్లాడుతూ ఒక వ్యక్తి ప్రస్తుతం ఎంత గొప్ప స్థాయిలో ఉన్నా దానికి కారణం వారి ఉపాధ్యాయులే అని అన్నారు. సమాజంలో కీలక బాధ్యత ఉపాధ్యాయులదే అని, తల్లి తండ్రుల తర్వాత పిల్లల పట్ల అంత బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణగారి ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎంఎల్సీ రవీంద్ర బాబు మాట్లాడుతూ విద్యవలననే ఇక్కడ ఉన్నవారందరం ప్రస్తుత స్థాయికి చేరుకున్నామన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పెయిన్ తో కూడిన వృత్తి అన్నారు. జీవితంలో ప్రతి దశలో ఉపాధ్యాయుడు ఉంటారన్నారు.జీవితంలో విద్యకు అత్యంత

(మిగతా 2లో)

పెందుర్తి ఎమ్మెల్యేకి స్వరూపానందేంద్ర ఆశీస్సులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఋషికేష్‌లో చాతుర్మాస్య దీక్ష నిర్వహిస్తున్న విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మా నందేంద్ర స్వాములను సోమవారం పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ కలిశారు. శ్రీ శారదా స్వరూప రాజశ్యామల, చంద్రమౌళీశ్వరుల పీఠార్చనలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించి పీఠాధిపతుల ఆశీస్సులు అందుకున్నారు. ఎమ్మెల్యే అదీప్ రాజ్ వెంట పెందుర్తి ప్రాంత ప్రముఖులు పలువురు పీఠాధిపతులను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.

ఉత్తరాంధ్ర కళాకారుల ప్రతిభ ప్రశంసనీయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర జిల్లాలు అంటేనే కవులు, కళాకారులకు ప్రసిద్ధిగా పేరుగాంచిందని, అటువంటి కళాకారులను గుర్తించి గురుపూజోత్సవం రోజు సత్కరించడం ఎంతో గర్వకారణంగా ఉందని శ్రీ గణేష్ యువజన సేవా సంఘం అధ్యక్షులు, అప్పన్న దర్శకర్తల మండలి సభ్యులు గంట్లశ్రీనుబాబు కొనియాడారు. సోమవారం ఇక్కడ డాబాగార్డెన్స్ వీజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో గురుపూజోత్సవం సందర్భంగా గురుశిష్య ప్రతిభా పురస్కార్ అవార్డులను రమేష్ ఎంటర్ టైనర్ అధినేత చదల వాడ రమేష్ బాబు (, గురువు), ఆర్టిస్ కండక్టర్ రూన్సీ (శిష్యురాలు) లకు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కవులు, రచయితలు, స్వచ్ఛంధ సంస్థలతో పాటు కళాకారులు పాత్ర కూడా అత్యంత ప్రశంసనీయమన్నారు.

అయితే ఆయా రంగాల్లో ప్రతిభా పాటవాలను ప్రదర్శించిన వారిని గుర్తించి తమ సంస్థ ద్వారా సత్కరించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా గతంలో 45 మంది మహిళా పోలీసులను సత్కరించామని, ఆ తరువాత కళాకారుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులను, స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ బాల కళాకారులను సత్కరించామన్నారు. ఇక గురుపూజోత్సవం సందర్భంగా ఏటా గురువులను సత్కరించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గణేష్ యువజన సేవా సంఘం గడచిన 39 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తుందన్నారు.

మరో 13 మంది కళాకారులను సత్కరించామని శ్రీనుబాబు వివరించారు. భవిష్యత్తులో కూడా ఆయా రంగాల్లో రాణించిన వారిని గుర్తించి గౌరవంగా సత్కరించుకోవడం జరుగుతుందన్నారు. కొంత మొత్తం ఆర్థిక సహాయం వీరికి అందచేశారు. సన్మానగ్రహీతలు చదలవాడ రమేష్ బాబు, రూన్సీలు మాట్లాడుతూ తమ ప్రతిభను గుర్తించి గురుపూజోత్సవం రోజు సత్కరించి అవార్డులను అందజేసిన గణేష్ యువజన సేవా సంఘంకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా అనేక మంది ప్రజల మన్ననలు మరింత పొందే విధంగా అందరి ఆశీస్సులు కోరుతున్నామన్నారు. ఇప్పటికే అనేక సంవత్సరాలుగా తమ కళాకారుల బృందం అనేక ప్రదర్శనలు ఇవ్వడం జరిగిందన్నారు. కళాకారులు మెరుగ్గా ఉంటేనే ఆయా ప్రాంతాలు సస్యశ్యామలంగా ఉంటాయన్నారు.

అయితే ప్రతిభాపాటవాలు ఉంటే ఎప్పటికైనా తమకు గుర్తింపు లభిస్తుందని చెప్పడానికి తాజాగా తమకు లభించిన ఆదరణే నిదర్శనమన్నారు. ప్రభుత్వము కూడ కళాకారులని ఆదుకోవాలని వీరు కోరారు.. ఈ సందర్భము గా రమేష్ మాస్టర్ బృందం నిర్వహించిన డాన్స్ లు అలరించాయి. ఈ కార్య క్రమంలో స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ నిర్వాహకుడు అర్. నాగరాజ్ పట్నాయక్, రేస్ ఈవెంట్స్ అధినేత దాడి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు వేగవంతం గావించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నాడు-నేడు ద్వారా చేపట్టిన పనులను వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలక్టర్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో నాడు-నేడు ద్వారా చేపట్టిన వివిధ పనుల పురోగతిపై జాయింట్ కలక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ తో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ మాట్లాడుతూ మంజూరైన స్కూల్ బిల్డింగ్ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వై.ఎస్.ఆర్. పట్టణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలలో ఆలసత్వం వహిస్తే కఠిన చర్యలు చేపడతామన్నారు. అదే విధంగా కొత్తగా మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలను వేగవంతం చేయ లని రోడ్లు , భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ బిల్డింగ్ ల మరమ్మత్తులు, నూతన భవనాల నిర్మాణాలు నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని పంచాయితీ శాఖ అధికారులను ఆదేశించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం, వై.ఎస్.ఆర్. జల కళ మరియు జలజీవన్ మిషన్ అమలు తీరు గురించి సంబంధిత అధికారులను కలక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ గృహ నిర్మాణాల వివరాలను గృహ నిర్మాణాల శాఖ ప్రాజెక్టు డైరక్టర్ శ్రీనివాస్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్టోబరు 31 నాటికి ఏ లబ్ధిదారుని గృహ నిర్మాణం బేస్మెంట్ లెవెల్ కన్నా తక్కువ ఉండరాదని, అందుకు అనుగుణంగా సొంతంగా గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులతో పనులు

(మిగతా 2లో)

చాకలిగెడ్డ పరిసర ప్రాంతాలలోని వ్యర్థాలను తొలగించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): చాకలిగెడ్డ పరిసర ప్రాంతాలలో వ్యర్థాలు, పిచ్చి మొక్కలు తొలగించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన 4వ జోన్, 31వ వార్డు పరిధిలోని చాకలిగెడ్డ, కనకాల దిబ్బ, డాబా గార్డెన్స్, వాంబే కాలనీ తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ బిపిన్ జైన్ తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చాకలిగెడ్డ శుభ్రం చేయించాలని, స్థానికులు శ్రమదానంతో దోభీఘాట్ పరిసరాలలో పిచ్చి మొక్కలు, వ్యర్థాలను తొలిగించజేయాలని, వార్డులో డ్రాగునీటి పైపు లైన్లు లీకులను పరిశీలించాలని, భూగర్భ మురుగునీటి పైపులు లీకులు లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. వార్డులో చాల చోట్ల ఆక్రమణలు వున్నాయని వాటిని తొలిగించాలని, కనకల దిబ్బలో ఇంటి నెంబర్ 28-18-26/2కు ఎదురుగా ఉన్న అనధికార కట్టడంపై చర్యలు తీసుకోవాలని, ఎస్కెఎంఎల్ టిఫిన్ సెంటర్ రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేస్తున్నందున వెంటనే ఆక్రమణ తొలగించాలని పట్టణ ప్రణాళికాదికారులను ఆదేశించారు.

అనంతరం వార్డులో సీజనల్ వ్యాధులపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని, స్వయంగా దోమల వృద్ధి ఎలా జెందుతాయో స్థానిక ప్రజలకు చూపించి అవగాహన కల్పించారు. పరిసరాలను పొడిగా ఉంచుకోవాలని, ఫ్రిడ్జ్ వెనుక భాగంలో నీరు ఎప్పటికప్పుడు తొలగించాలని, పూల కుండీలు, మంచి నీటి తొట్టెలలో నీరు నిల్వ లేకుండా చూడాలని, పరిసరలలో కొబ్బరి బొండాలు, ఖాళీ సీసాలు, టైర్లు లాంటివి ఉండకుండా చూడాలని సూచించారు.

వార్డులో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించేందుకు కార్యదర్శులు, వాలంటీర్లు, మలేరియా

(మిగతా 2లో)

బ్రిటన్ కొత్త ప్రధానిగా లిజ్ ట్రస్

లండన్: బ్రిటన్ కొత్త ప్రధానమంత్రి ఎవరనేది తేలిపోయింది. అధికార కన్జర్వేటివ్ పార్టీ కొత్త ప్రధాని పేరును ప్రకటించింది. మాజీ ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్ వారసులెవరనేది తేలేసింది. బ్రిటన్ కొత్త ప్రధానిగా లిజ్ ట్రస్ ఎన్నికయ్యారు. తన సమీప ప్రత్యర్థి, కేబినెట్ సహచరుడు రుషి సునాక్‌ను ఆమె ఓడించారు. బోరిస్ జాన్సన్ ప్రభుత్వంలో ఆమె విదేశాంగ శాఖ మంత్రి. రిషి సునాక్.. ఆర్థిక శాఖకు ప్రాతినిధ్యాన్ని వహించారు. లిజ్ ట్రస్‌కు మొత్తం 81,326 ఓట్లు పోల్ అయ్యాయి. రిషి సునాక్‌కు పడిన ఓట్ల సంఖ్య 60,399 మాత్రమే. 20,987 ఓట్ల తేడాతో ఆమె రిషి సునాక్‌ను ఓడించారు. సెంట్రల్ లండన్‌లోని క్వీన్ ఎలిజబెత్ 2 సెంటర్‌లో ఎన్నికల ఫలితాలను వెల్లడించారు కన్జర్వేటివ్ పార్టీ ప్రతినిధులు. ఫలితాలు ప్రకటించే సమయానికి లిజ్ ట్రస్.. రిషి సునాక్ ఒకేచోట ఉన్నారు. లిజ్ ట్రస్ పేరును ప్రకటించిన వెంటనే రిషి సునాక్ ఆమెను అభినందించారు.

లిజ్ ట్రస్‌కు మొత్తంగా 81,326 ఓట్లు పోల్ అయ్యాయి. రిషి సునాక్‌కు పడిన ఓట్ల సంఖ్య 60,399 మాత్రమే. 20,987 ఓట్ల తేడాతో ఆమె రిషి సునాక్‌ను ఓడించారు. సెంట్రల్ లండన్‌లోని క్వీన్ ఎలిజబెత్ 2 సెంటర్‌లో ఎన్నికల ఫలితాలను వెల్లడించారు కన్జర్వేటివ్ పార్టీ ప్రతినిధులు. ఫలితాలు ప్రకటించే సమయానికి లిజ్ ట్రస్.. రిషి సునాక్ ఒకేచోట ఉన్నారు. కన్జర్వేటివ్ పార్టీ ఛైర్మన్ అండ్రూ స్టీఫెన్సన్, సర్ గ్రాహమ్ బ్రాడీ ఈ ఫలితాలను వెల్లడించారు. లిజ్ ట్రస్ పేరును ప్రకటించిన వెంటనే రిషి సునాక్ ఆమెను అభినందించారు.

జాబ్ ఇంటర్వ్యూగా.. బోరిస్ జాన్సన్ కేబినెట్ మంత్రులతో పాటు కన్జర్వేటివ్ పార్టీ ముఖ్య నాయకులు దీనికి హాజరయ్యారు. లిజ్ ట్రస్‌ను అభినందనలతో ముంచెత్తారు. అనంతరం మాట్లాడారు. తన ప్రాధాన్యతల గురించి వివరించారు. బ్రిటన్ ప్రధానిగా తన ఎన్నిక-చరిత్రలోనే ఓ సుదీర్ఘమైన జాబ్ ఇంటర్వ్యూగా అభివర్ణించారు. ఈ ఇంటర్వ్యూ కోసం తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. కన్జర్వేటివ్ పార్టీ ఎంత శక్తిమంతమైనదో దీని ద్వారా మరోసారి తేలిందని పేర్కొన్నారు.

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

సీఎం అధ్యక్షతన ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ బోర్డ్ సమావేశం

పూర్తిచేయాలని లక్ష్యం.

ఆరు గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకూ ఎస్ఐపీబీ ఆమోదం. ఈ ఆరు ప్రాజెక్టుల కోసం రూ.81,043 కోట్ల పెట్టుబడి. 20,130 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాల కల్పన.

గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు రాష్ట్ర ఆర్థిక ముఖ చిత్రాన్ని మార్చబోతున్నాయి. ప్రాజెక్టుల్లో భారీగా ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తోంది. క్లీన్ ఎనర్జీలో దేశానికి ఆదర్శంగా నిలుస్తాయి. రైతులకు పెద్దగా ఆదాయాలు రాని భూముల్లో ఏడాదికి ఎకరాకు రూ.30వేల వరకూ లీజు కింద డబ్బు వస్తుంది. దీనివల్ల వారికి ఆదాయాలు కూడా పెరుగుతాయి. పరిశ్రమల ఏర్పాటు, వాటి నిర్వహణ తదితర వాటి కోసం పెద్ద ఎత్తున సంస్థలు ప్రవేశిస్తాయి. వాటిద్వారా నైపుణ్యాభివృద్ధి జరుగుతుంది.

ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి (గ్రామీణాభివృద్ధి, సంచారశాఖతోబాటుశాఖ) బూడి ముత్యాలనాయుడు, విద్యుత్, అటవీ, పర్యావరణ, భూగర్భ గనులుశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, పరిశ్రమలు, పెట్టుబడులు, మౌలికవసతులశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, కార్మిక, ఉపాధి, శిక్షణశాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్, ఏపీస్ సమీర్ శర్మ, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వీఎంఆర్‌డీఏలో ఘనంగా గురు పూజోత్సవం

ప్రాధాన్యత ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలన్తింటిని నాడు నేడు క్రింద అభివృద్ధి పరచిందని తెలిపారు.

ఈ కార్యక్రమం లో ఇంకా జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ జె. సుబద్ర, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్, వరుదు కళ్యాణి, వి. ఎం ఆర్ డి ఎ వైస్ చైర్మన్ అక్కరమాని విజయ నిర్మల తదితరులు ప్రసరిగించారు.

కార్యక్రమం లో ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భముగా పలువురు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం జిల్లా కలెక్టర్, నగర మేయరు, ఎంఎల్ సి లు, ఇతర ప్రముఖులు సన్మానం గావించారు.

నాడు-నేడు పనులు వేగవంతం గావించాలి

త్వరితగతిన పూర్తి చేయించాలని జిల్లా కలక్టర్ ఆదేశించారు. అదే విదంగా డిశంబరు 20 నాటికి లబ్దిదారుల గృహ నిర్మాణాలు పూర్తి కావాలని అందుకు ప్రతి నెల టార్గెట్ నిర్ణయించుకొని పని చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్టు డైరక్టర్ శోభారాణి, డ్వామా, జి.వి.ఎం .సి. మరియు సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.

వాకలిగిర్జ పరిసర ప్రాంతాలలోని పర్యాటకులను తాలగించండి

సిబ్బంది కృషి చేయాలని, దోమలు వృద్ధి చెందే ప్రాంతాలను గుర్తించి దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ చక్రవర్తి, పర్యవేక్షక ఇంజనీరు కృష్ణా రావు, ఎసిపి వెంకటేశ్వరరావు, ఎఎంఓహెచ్ డాక్టర్ కిషోర్, కార్యనిర్వాహక ఇంజనీరు రమణమూర్తి, ఇతర జివిఎంసి సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బ్రిటన్ కొత్త ప్రధానిగా లిజ్ ట్రస్

ఆర్థిక రంగం బలోపేతం.. ఎన్నికల ప్రచార సమయం, టీవీ డిబేట్లల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నానని లిజ్ ట్రస్ చెప్పారు. వాటిని చిత్తశుద్ధితో అమలు చేస్తానని అన్నారు. పన్నులు తగ్గింపు, ఆర్థిక రంగానికి మరింత ఊతం ఇచ్చే విధానాలను అమలు చేయడానికి తొలి ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొనడానికి సమగ్ర ప్రణాళికలను రూపొందించుకున్నామని, వాటిని అంతే సమర్థవంతంగా అమలు చేస్తానని అన్నారు.

2024 ఎన్నికల్లో.. ఇంధన సరఫరాపై దీర్ఘకాలిక ప్రణాళికలను అనుసరించాల్సిన అవసరం ఏర్పడిందని లిజ్ ట్రస్ వ్యాఖ్యానించారు. అలాంటి ప్రణాళికలను అమలు చేస్తానని చెప్పారు. కేసనల్ హెల్త్ సర్వీస్‌ను పకడ్బందిగా అమలు చేస్తానని, తన మలి ప్రాధాన్యత ఇదేనని పేర్కొన్నారు. డెలివరీ సిస్టమ్‌ను అనుక్షణం పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఆయా దీర్ఘకాలిక ప్రణాళికలతో 2024 ఎన్నికలను ఎదుర్కొంటామని, గొప్ప విజయాన్ని సాధిస్తామని లిజ్ ట్రస్ ధీమా వ్యక్తం చేశారు.

కార్మిక అనుకూల ప్రభుత్వ విధానాలతో దేశ పురోగతి

విజయవాడ, (పీఐబీ): ప్రధాన మంత్రి శ్రమ-యోగి మాన్‌ధన్ యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన , ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన వంటి వివిధ కార్యక్రమాలు కార్మికులకు ఒక రకమైన భద్రతను కల్పించాయి. ఇలాంటి పథకాల వల్ల అసంఘటిత రంగ కార్మికుల్లో తమ శ్రమను గుర్తించి, దేశం తనని తరతమ భేద భావం లేకుండా సమానంగా గౌరవిస్తుందన్న నమ్మకం కలిగింది.

కరోనా కాలంలో కూడా మన ఆర్థిక వ్యవస్థపై దేశం ఎదుర్కొనే తీరును మనం సాక్షిగా పరిశీలించాం. ఈకాలంలో 'ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్' లక్షలాది చిన్న పరిశ్రమలకు సహాయం చేసింది. ఒక అధ్యయనం ప్రకారం, ఈ పథకం సుమారు 1.5 కోట్ల మంది ఉపాధిని నిలిపేలా చేసింది. కరోనా కాలంలో ఉద్యోగులకు వేల కోట్ల రూపాయలు అడ్వాన్స్ గా ఇచ్చినందున ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ- %జూఖీ% కూడా చాలా సహాయం చేసినట్టైంది , మిత్రులారా, ఈ రోజు దేశం తన కార్మికులను వారి కష్టకాలంలో ఆదుకున్నట్లే, కార్మికులు ఈ మహమ్మారి నుండి కోలుకోవడంలో తమ పూర్తి శక్తిని వెచ్చించడం మనం చూస్తున్నాము. నేడు భారతదేశం మళ్లీ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా అవతరించింది , చాలా క్రెడిట్ మన కార్మికులకు వెళుతుంది.

కేవలం ఒక సంవత్సరంలో, 400 రంగాలలో విస్తరించి ఉన్న సుమారు 28 కోట్ల మంది కార్మికులు ఇ-శ్రమ్ పోర్టల్‌లో తమను తాము నమోదు చేసుకున్నారు. ఇది ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు, వలస కూలీలు, గృహకార్మికులకు మేలు చేస్తుంది. ఇప్పుడు ఈ వ్యక్తులు కూడా యూనివర్సల్ అకౌంట్ నంబర్ వంటి సౌకర్యాల ప్రయోజనాన్ని పొందుతున్నారు. కార్మికులకు ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు 'ఇ-శ్రమ్ పోర్టల్' నేషనల్ కెరీర్ సర్వీస్, ఆసీమ్ పోర్టల్ , ఉద్యమం పోర్టల్‌తో కూడా అనుసంధానిస్తున్నారు.

గత ఎనిమిదేళ్లలో, బానిస మనస్తత్వాన్ని ప్రతిబింబించే బానిసత్వ కాలం నుండి చట్టాలను రద్దు చేయడానికి ప్రభుత్వం చొరవ తీసుకుంది. దేశం ఇప్పుడు మార్పు చెందుతుంది, కార్మిక చట్టాలను సంస్కరిస్తోంది , సరళీకృతం చేస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని, 29 కార్మిక చట్టాలు నాలుగు సాధారణ లేబర్ కోడ్‌లుగా మార్పు చెందాయి. దీంతో కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఆరోగ్య భద్రత వంటి అంశాల్లో మన కార్మిక సోదరులు, సోదరీమణులు మరింత బలపడతారు. కొత్త లేబర్ కోడ్‌లలో ఇంటర్-స్టేట్ మైగ్రెంట్ లేబర్ నిర్వచనం కూడా సరళీకృతం అయ్యింది. మన వలస కార్మిక సోదరులు, సోదరీమణులు కూడా 'ఒక దేశం, ఒకే రేషన్ కార్డ్' పథకం ద్వారా చాలా లాభపడ్డారు.

దేశ కార్మిక మంత్రిత్వ శాఖ కూడా 'అమృత్ కాల్'లో 2047కి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికని సిద్ధం చేస్తోంది. భవిష్యత్తులు అనువైన కార్యాలయాలు, ఇంటి నుండి పని చేసే వ్యవస్థ , సౌకర్యవంతమైన పని గంటలు ఈ కాలానికి ఏంటో అవసరం. మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యానికి అవకాశాలుగా మనం సౌకర్యవంతమైన కార్యాలయాల వంటి వ్యవస్థలను ఉపయోగించవచ్చు.

జివిఎంసిలో "స్పందన" కార్యక్రమం నిర్వహణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జివిఎంసి ప్రధాన కార్యాలయంలో "స్పందన" కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఉదయం 11.00 గంటల నుండి నిర్వహించారు.

"స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 77 ఫిర్యాదులు: "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు ఒకటవ జోనుకు 2, రెండవ జోనుకు 17, మూడవ జోనుకు 26, నాలుగవ జోనుకు 8, ఐదువద జోనుకు 11, ఆరవ జోనుకు 6, ఎనిమిదవ జోనుకు 2, మెయిన్ ఆఫీసునకు 5, మొత్తము 77 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో పరిపాలనా విభాగానికి 3, రెవెన్యూ కు 8, ప్రజారోగ్యానికి 5, టౌన్ ప్లానింగ్ కు 35, ఇంజినీరింగ్ కు 14, యుసిడికి 10, హార్టికల్చర్ కు 1, ఎడ్యుకేషన్ కు 1 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మేయర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ వై. శ్రీనివాస రావు, ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, సిసిపి సురేష, జెడి(అమృత్) విజయ భారతి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, డిసిఆర్ ఫణిరాం, ఎడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి, ఎఫ్.ఎ & ఎ.ఓ మాలికాంబ, డిపిఓ చంద్రిక, అందరు పర్యవేక్షక ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కౌంటర్ టిక్కెట్లు కూడా ఆన్‌లైన్‌లో రద్దు చేసుకోవచ్చు

హైదరాబాద్: వెయిటింగ్ లిస్టు ప్రయాణికులు టికెట్ రీఫండ్ కోసం ఇక రిజర్వేషన్ కౌంటర్లకు వెళ్లవలసిన అవసరం లేదు. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ ద్వారా టికెట్ రీఫండ్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. సాధారణంగా ఆన్‌లైన్‌లో టికెట్టు బుక్ చేసుకొన్న ప్రయాణికులకు మాత్రమే తిరిగి ఆన్‌లైన్ ద్వారా రీఫండ్ చేసుకొనే సౌలభ్యం ఉంది. ఇటీవల ఆ సదుపాయాన్ని కౌంటర్ టికెట్లకు సైతం విస్తరించారు.రైల్వే రిజర్వేషన్ కేంద్రాల్లో టికెట్ తీసుకొన్నా తమ సీటు నిర్ధారణ కాక వెయిటింగ్ లిస్టులో ఉంటే ప్రయాణికులు రిజర్వేషన్ కార్యాలయాల్లోనే రీఫండ్‌కు దరఖాస్తు చేసుకోవలసి ఉండేది. కానీ 15 శాతం మంది అలా వెళ్లలేకపోతున్నట్లు అంచనా. సకాలంలో వెళ్లలేక చాలామంది టికెట్ డబ్బును నష్టపోవలసి వస్తోంది. దీన్ని నివారించేందుకు రైల్వేశాఖ కౌంటర్ టికెట్లకు సైతం ఆన్‌లైన్ రీఫండ్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది.

అరగంట ముందు వాలు... ఐఆర్‌సీటీసీ ద్వారా రిజర్వేషన్ బుక్ చేసుకొనే వెయిటింగ్ లిస్టు ప్రయాణికులు తమ ప్రయాణం నిర్ధారణ కాని పక్షంలో రైలు బయలుదేరే సమయానికి అరగంట ముందు వరకు కూడా టికెట్లు రద్దు చేసుకోవచ్చు. డబ్బులు ఆటోమేటిక్‌గా వారి ఖాతాలో చేరిపోతాయి. కానీ టికెట్ టికెట్లకు ఆ అవకాశం లేదు. తాజా మార్పుతో కౌంటర్‌లో టికెట్లు తీసుకున్న వాళ్లు ఆన్‌లైన్ రీఫండ్ చేసుకోవచ్చు. రైలు సమయానికి అరగంట ముందు కూడా రద్దు చేసుకోవచ్చు. కానీ టికెట్ డబ్బులు తీసుకొనేందుకు మాత్రం రైలు బయలుదేరిన నాలుగు గంటలలోపు రిజర్వేషన్ కౌంటర్‌కు వెళ్లవలసి ఉంటుంది. 'ఇది ప్రయాణికులకు ఎంతో ఊరట. రిజర్వేషన్ నిర్ధారణ అవుతుందని రైలు బయలుదేరే వరకూ ఎదురు చూసేవాళ్లు చివరి నిమిషంలో కౌంటర్లకు వెళ్లి టికెట్ రద్దు చేసుకోలేకపోతున్నారు. అలాంటి వారికిది చక్కటి అవకాశం' అని దక్షిణమధ్య రైల్వే ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

30 శాతం కౌంటర్ టికెట్లు

ప్రతి ట్రైన్‌లో 30 శాతం వరకు వెయిటింగ్ లిస్టు టికెట్లను ఇవ్వొచ్చు.18 నుంచి 24 బోగీలు ఉన్న రైళ్లలో స్లీపర్, ఏసీ బోగీల సంఖ్య మేరకు 300 వరకు వెయిటింగ్ లిస్టు టికెట్లను ఇస్తారు. కానీ చాలా సందర్భాల్లో 400 వరకూ వెయిటింగ్ లిస్టు జాబితా పెరిగిపోతుంది.

70 శాతం మంది ప్రయాణికులు ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ ద్వారానే టికెట్లు బుక్ చేసుకుంటున్నారు. 30 శాతం మంది మాత్రమే కౌంటర్ల వద్దకు వెళ్తున్నారు.

మంగళవారం 6-9-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్ష రుతువు
భాద్రపద మాసం

తిథి : శు. అష్టమి ఉ. 10.37
నక్షత్రం : జ్యేష్ఠ రా. 09.39
వర్జ్యం : తె. 05.06 ల 06.47 వ

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607

విశాఖ సమాచారమ్
చదవండి చదివించండి
సెల్: 9393949345
8247526179

తిరుమలలో బాలీవుడ్ సీనీ నటీ అర్చనా గౌతమ్‌కు అవమానం



తిరుమల: బాలీవుడ్ సినిమాల్లో నటించిన అర్చనా గౌతమ్ తనకు బ్రేక్ దర్శనం టికెట్లు ఇవ్వడం లేదంటూ ఆరోపిస్తూ గలాటా సృష్టించింది. తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం చేసుకునేందుకు వచ్చిన తనతో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సిబ్బంది దురుసుగా ప్రవర్తించారని ఆరోపించింది. తాను డబ్బులు చెల్లించినా బ్రేక్ దర్శనం టికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని పెద్దగా ఏడుస్తూ సెల్ఫీ వీడియో తీసుకోవడానికి ప్రయత్నించింది.దీంతో ఆమెను సెల్ఫీ వీడియో తీయకుండా టీటీడీ సిబ్బంది అడ్డుకున్నారు. టీటీడీ ఈవో కార్యాలయంలోని సిబ్బంది తనను కొట్టే ప్రయత్నం చేశారని అర్చనా గౌతమ్ ఆరోపిస్తోంది. తనతో తప్పుగా ప్రవర్తించినవారిని దేవుడు వదిలిపెట్టడని శిక్షిస్తాడని కన్నీట పర్యంతం అయ్యింది.భారతదేశంలోని హిందూ ధార్మిక స్థలాలు దోపిడీ స్థలాలుగా మారాయని అర్చనా గౌతమ్ నిప్పులు చెరిగింది. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాల్లో వీడియో పోస్టు చేసింది.వీఐపీ దర్శనం పేరుతో ఒక వ్యక్తి నుంచి రూ.10500 వసూలు చేస్తున్నారని.. ఈ దోపిడి అడ్డుకట్ట వేయాలని అర్చనా గౌతమ్ కోరింది. తనతో తప్పుగా వ్యవహరించిన టీటీడీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆమె ఏపీ ప్రభుత్వాన్ని కోరింది. కాగా ఈవో కార్యాలయంలో ఆమె సెల్ఫీ వీడియో తీసేందుకు యత్నించగా టీటీడీ సిబ్బంది అడ్డుకునే యత్నం చేయడం వీడియోలో స్పష్టంగా కనిపించింది.అయితే ఘటనపై టీటీడీ వాదన మరోలా ఉంది. వినయకచవితి రోజు జరిగిన గొడవ తాలూకా వీడియోని.. ఆమె ఈ రోజు పోస్ట్ చేసిందని టీటీడీ చెబుతోంది. ఓ ప్రజాప్రతినిధి సిఫార్స్ లేఖని ఆమె తెచ్చిందని.. ఆ లెటర్ సమయం ముగిసిపోవడంతో బ్రేక్ దర్శనం ఇవ్వలేదని టీటీడీ సిబ్బంది చెబుతున్నారు. కాగా అర్చనా గౌతమ్ బాలీవుడ్లో నటిగా కొనసాగుతూనే ఉత్తరప్రదేశ్ లోని హస్తినాపూర్ నుంచి గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయింది.కాగా 25 ఏళ్ల అర్చనా గౌతమ్ గతంలో మిస్ ఉత్తరప్రదేశ్ టైటిల్ను గెలుచుకుంది. బాలీవుడ్ లో గ్రేట్ గ్రాండ్ మస్తీ హాసీనా పార్కర్ భారత్ కంపెనీ జంక్షన్ వారణాసి వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో అర్చనా గౌతమ్ నటించింది.

నేడు జి-20 దేశాలలో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ

విజయవాడ, (పీఐబీ): ఈ సంవత్సరం, భారతదేశం 670 బిలియన్ డాలర్లు అంటే 50 లక్షల కోట్ల రూపాయల విలువైన వస్తువులను ఎగుమతి చేసింది. ప్రతి సవ్వత్సరం అధిగమిస్తూ, భారతదేశం %ఏ%418 బిలియన్లు అంటే 31 లక్షల కోట్ల రూపాయల సరుకుల ఎగుమతిలో కొత్త రికార్డు సృష్టించింది.

గత ఎనిమిది సంవత్సరాలలో, 100 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువ గల కంపెనీలు తయారయ్యాయి. ప్రతి నెలా కొత్త కంపెనీలు పుట్టుకొస్తున్నాయి. గత ఎనిమిదేళ్లలో సృష్టించిన ఈ యునికార్న్ సంస్థల విలువ నేడు దాదాపు 150 బిలియన్ డాలర్లు అంటే మన దేశ మొరకం విలువలో దాదాపు 12 లక్షల కోట్ల రూపాయలు.

2014 తర్వాత మొదటి 10,000 స్టార్ట్-అప్‌లను చేరుకోవడానికి మనకు దాదాపు 800 రోజులు పట్టింది. ఇటీవల ఈ వ్యవస్థలో చేరడానికి 10,000 కొత్త స్టార్ట్-అప్‌లకు 200 రోజుల కంటే తక్కువ సమయం పట్టింది. గత ఎనిమిదేళ్లలో, మనం కొన్ని వందల స్టార్టప్‌ల నుండి నేడు 70,000కి పెరిగాము. ఈ స్టార్టప్‌లు భారతదేశంలోని అనేక రాష్ట్రాలు చిన్న నగరాల్లో విస్తరించి ఉన్నాయి. అంతేకాకుండా, వివిధ పరిశ్రమలతో అనుసంధానమై సుమారు 50 కంటే ఎక్కువ రకాల ఆంకుర పరిశ్రమలు ఉన్నాయి. ఇవి దాదాపుగా ప్రతి రాష్ట్రంలో, దేశంలోని 650 కంటే ఎక్కువ జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. దాదాపు 50 శాతం స్టార్టప్‌లు రెండవ స్థాయి, మూడవ స్థాయి నగరాల్లో ఉన్నాయి.

డిజిటల్ విప్లవం భారతదేశం గత కొన్ని సంవత్సరాలుగా పనిచేసిన వేగానికి ఉదాహరణ. 2014లో మన దేశంలో కేవలం 6.5 కోట్ల మంది బ్రాడ్‌బ్యాండ్ సబ్స్క్రైబర్లు మాత్రమే ఉండగా.. ఈ రోజు వారి సంఖ్య 78 కోట్లు దాటింది.

2014లో ఒక జిబి డేటా దాదాపు రూ.200 ఉండగా.. ప్రస్తుతం దాని ధర రూ.11-12కి పడిపోయింది.

2014లో దేశంలో 11 లక్షల కి.మీ ఆప్టికల్ ఫైబర్ ఉంది. ఇప్పుడు దేశంలో వేసిన ఆప్టికల్ ఫైబర్ పొడవు 28 లక్షల కి.మీ దాటింది.

భారతదేశంలో తయారీని వేగవంతం చేయడానికి ప్రభుత్వం సుమారు రూ. 2 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక PLI పథకాన్ని ప్రారంభించింది.

గత ఏడు-ఎనిమిదేళ్లలో, భారత ప్రభుత్వం DBT (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) ద్వారా ఒకే క్లిక్‌తో లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బు పంపింది. మనం ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా పంపిన మొత్తం రూ. 22 లక్షల కోట్ల కంటే ఎక్కువ.

మనం మల్టీమోడల్ కనెక్టివిటీపై ఒకరికొకరు సహకరించుకోవడం పై దృష్టి పెడుతున్నాము. సాగర్‌మాల, భారత్ మాల, పర్వత్ మాల, పోర్టుల నేతృత్వంలో అభివృద్ధి సాధ్యమవుతుంది.

నేడు భారతదేశం సామాజిక, భౌతిక, మౌలిక సదుపాయాలలో అపూర్వమైన పెట్టుబడిని చూస్తాంది. కొత్త విద్యా విధానం అమలుకు ఏకాభిప్రాయ వాతావరణం ఏర్పడగా, మరోవైపు కొత్త ఆరోగ్య విధానాన్ని అమలు చేసేందుకు కసరత్తు సాగుతోంది. నేడు, చిన్న నగరాలను విమాన మార్గాలతో కలుపుతూ భారతదేశంలో రికార్డు స్థాయిలో కొత్త విమానాశ్రయాలు నిర్మితమౌతున్నాయి. భారతదేశంలో ఈరోజు నగర అనుసంధానం-మెట్రో కనెక్టివిటీపై జరుగుతున్న పని ఇంతకు ముందెన్నడూ జరగలేదు. ఈ రోజు భారతదేశంలో రికార్డు సంఖ్యలో కొత్త మొబైల్ టవర్లు నెలకొల్పుతున్నారు 5%+% భారతదేశ కలుపులను తడుతోంది. భారతదేశంలో నేడు రికార్డు సంఖ్యలో గ్రామాలు ఆప్టికల్ ఫైబర్‌తో అనుసంధానమై ఉన్నాయి.

సుపరిపాలన కోసం ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకొచ్చిన, దానిని దేశ ప్రజలు అంగీకరిస్తారని, ఆదరిస్తారని దేశ ప్రజలపై మాకు పూర్తి నమ్మకం ఉంది. ఈ ప్రజామోదం ఫలితం ప్రపంచంలోని అత్యుత్తమ డిజిటల్ లావాదేవీ ప్లాట్‌ఫారమ్ ఏకీకృత చెల్లింపుల ఇంటర్‌ఫేస్ రూపంలో అందరి ముందు ఉంది, అంటే యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్. ప్రపంచ డిజిటల్ లావాదేవీల్లో 40 శాతం భారతదేశంలోనే జరుగుతున్నాయి. నేడు, వీధి వ్యాపారులు సుదూర గ్రామాల నుండి నగరాల ప్రాంతాలకు చెందిన దేశీయులు 10-20 రూపాయల నుండి లక్షల రూపాయల వరకు సులభంగా డిజిటల్ లావాదేవీలు చేస్తున్నారు.

కలుపుకొని అభివృద్ధి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద దేశంలోని 11 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాలకు సుమారు రెండు లక్షల కోట్ల రూపాయలు బదిలీ అయ్యాయి.

నేడు, దేశంలోని 3 కోట్ల మంది పేదలు వారి పక్కా కొత్త గృహాలను పొందారు, అక్కడ వారు నివసించడం ప్రారంభించారు. నేడు, దేశంలోని 50 కోట్ల మందికి పైగా పేదలకు 5 లక్షల రూపాయల వరకు ఉచిత చికిత్స సౌకర్యం ఉంది. నేడు దేశంలోని 25 కోట్ల మందికి పైగా పేదలకు ప్రమాద బీమా, ఒక్కొక్కరికి రూ.2 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ ఉన్నాయి. నేడు దేశంలోని దాదాపు 45 కోట్ల మంది పేదలకు జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు ఉన్నాయి.

ప్రధానమంత్రి స్వనిధి ఆర్థ్యరంలో దేశంలోని 35 లక్షల మంది వీధి వ్యాపారులు ఆర్థిక సహాయం పొందారు.

ముద్రా యోజన కింద దేశవ్యాప్తంగా చిన్న పారిశ్రామికవేత్తలకు రూ.20 లక్షల కోట్లకు పైగా రుణాలు అందించారు.

రుణగ్రహీతల్లో తొలిసారిగా వ్యాపారాన్ని ప్రారంభించి కొత్త పారిశ్రామికవేత్తలుగా మారినవారు దాదాపు 7 కోట్ల మంది ఉన్నారు. అంటే, ముద్రా యోజన సహాయంతో, 7 కోట్ల మందికి పైగా ప్రజలు మొదటిసారిగా స్వయం ఉపాధికో ముడిపడి ఉన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలు 70 శాతం రుణాలు పొందారు.

'ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్' లక్షలాది చిన్న పరిశ్రమలకు సహాయం చేసింది. ఒక అధ్యయనం ప్రకారం, ఈ పథకం సుమారు 1.5 కోట్ల మంది ఉద్యోగాలను ఆదా చేసింది.

MSME - సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలకు గరిష్ట మద్దతు!

MSME రంగాన్ని బలోపేతం చేయడానికి, ప్రభుత్వం గత ఎనిమిదేళ్లలో బడ్జెట్‌ను 650 శాతానికి పైగా పెంచింది.

11 కోట్ల మందికి పైగా ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఈ రంగంతో అనుసంధానమయ్యారు. అందుకే నేడు గరిష్ట ఉపాధిని అందించడానికి %మీఏజీ%లు చాలా కీలకమైనవి.

కాబట్టి, 100 సంవత్సరాలలో అతిపెద్ద సంక్షోభం మమ్మల్ని తాకినప్పుడు, మనం చిన్న సంస్థలను కాపాడాలని వాటికి కొత్త శక్తిని ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ పథకం కింద, కేంద్ర ప్రభుత్వం %మీఏజీ%లకు రూ.3.5 లక్షల కోట్లు అందజేస్తుంది.

దీని వల్ల దాదాపు 1.5 కోట్ల ఉద్యోగాలు ఆదా అయ్యాయని ఒక నివేదిక పేర్కొంది.

ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్

దేశం ఇప్పుడు మారుతోంది, కార్మిక చట్టాలను సంస్కరిస్తోంది సరళీకృతం చేస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని, 29 కార్మిక చట్టాలను నాలుగు సాధారణ లేబర్ కోడ్‌లుగా మార్చాం.

30,000 కంటే ఎక్కువ మార్పుల ద్వారా, 1500 కంటే ఎక్కువ చట్టాలను రద్దు చేయడం ద్వారా, కంపెనీల చట్టంలోని అనేక నిబంధనలను నేరరహితం చేయడం ద్వారా, భారతదేశంలోని కంపెనీలు అభివృద్ధి చెందడమే కాకుండా కొత్త శిఖరాలను సాధించగలవని నిర్ధారణ అయ్యింది.

జిఎస్టి ఇప్పుడు కేంద్ర, రాష్ట్రాలలో అనేక పన్నుల వెబ్‌సైట్‌ను భర్తీ చేసింది. ఈ సరళీకరణ ఫలితాన్ని దేశం కూడా గమనిస్తోంది. ఇప్పుడు జిఎస్టి వసూళ్లు ప్రతినెలా లక్ష కోట్ల రూపాయలు దాటడం సాధారణమైపోయింది.

ఒకే దేశం- ఒకే విధానం

మనం విధాన స్థిరత్వం, సమన్వయం సులభంగా వ్యాపారం చేయడంపై దృష్టి పెట్టాము. గతంలో వేలకొద్దీ నిబంధనలను, పాత చట్టాలను రద్దు చేశాం. సంస్కరణలతో భారతదేశాన్ని ఒక దేశంగా బలోపేతం చేయడానికి మనం కృషి చేసాము. ఇది ఒక దేశం-ఒక పన్ను %జుం%, ఒక దేశం-ఒక గ్రిడ్, ఒక దేశం-ఒక మొబిలిటీ కార్డ్, ఒక దేశం-ఒక రేషన్ కార్డ్ కావచ్చు, ఈ ప్రయత్నాలన్నీ మన దృఢమైన స్పష్టమైన విధానాలకు ప్రతిబింబం.

విశాఖ సమాచారమ్

మంగళవారం 6-9-2022

వృద్ధాప్యం

మీ పాదాలను చురుకుగా, బలంగా ఉంచండి !!

మన వయస్సు పెరుగుతున్నప్పుడు మరియు వృద్ధాప్యం చెందుతున్నప్పుడు, మన పాదాలు ఎల్లప్పుడూ చురుకుగా, బలంగా ఉండాలి.

మనం నిరంతరం వృద్ధాప్యం చెందుతున్నందున, మన జుట్టు బూడిదరంగు (లేదా) చర్మం కుంగిపోవడం (లేదా) ముఖంపై ముడతలు పడటం గురించి మనం భయపడకూడదు.

దీర్ఘాయువు లినంకేతాల మధ్య, ప్రముఖ యుఎస్ మ్యాగజైన్ "ప్రివెన్షన్" ద్వారా సంగ్రహించినట్లుగా, సుదీర్ఘమైన ఫిట్ లైఫ్, బలమైన కాళ్ల కండరాల పైన లిఅత్యంత ముఖ్యమైనవి, అవసరమైనవిగా నిరూపణ చేయబడ్డాయి.

దయచేసి ప్రతిరోజూ నడవండి.

మీరు కేవలం రెండు వారాల పాటు మీ కాళ్ళను కదపకపోతే, మీ కాళ్ళ బలం 10 సంవత్సరాలు తగ్గుతుంది.

కేవలం నడవండి.

డెన్మార్క్‌లోని కోపెన్‌హాగన్ విశ్వవిద్యాలయం నుండి జరిపిన ఒక అధ్యయనంలో వృద్ధులు, యువకులు, రెండు వారాల పాటు లినిష్క్రియాత్మకత, వల్ల కాళ్ల కండరాల బలం లిమూడవ వంతు బలహీనపడవచ్చు, ఇది 20-30 సంవత్సరాల వృద్ధాప్యానికి సమానం !!

కాబట్టి నడవండి.

మన కాలి కండరాలు బలహీనపడటం వలన, మనం తరువాత తెలుసుకుని వ్యాయామాలు చేసినప్పటికీ, కోలుకోవడానికి చాలా సమయం పడుతుంది.

కాబట్టి నడవండి.

అందువల్ల, లినడక వంటి రెగ్యులర్ వ్యాయామం చాలా ముఖ్యం.

మొత్తం శరీర బరువు/ లోడ్ అలాగే ఉండి కాళ్లపై విశ్రాంతి తీసుకుంటుంది.

పాదాలు ఒక రకమైన స్తంభాలు లి, మానవ శరీరం యొక్క మొత్తం బరువును భరిస్తూ ఉంటాయి.

రోజూ నడవండి.

ఆసక్తికరంగా, ఒక వ్యక్తి యొక్క బలం ఎముకలలో 50%, కండరాలలో 50%, రెండు కాళ్లలో ఉంటాయి.

రోజూ నడవండి.

మానవ శరీరంలోని అతి పెద్ద, బలమైన కీళ్ళు, ఎముకలు కూడా కాళ్లలో ఉన్నాయి.

రోజు 10 వేల అడుగులు నడవండి

బలమైన ఎముకలు, బలమైన కండరాలు మరియు సౌకర్యవంతమైన కీళ్ళు లిబరన్ ట్రయాంగిల్ లిను ఏర్పరుస్తాయి,

ఇవి అత్యంత ముఖ్యమైన భారాన్ని కలిగి ఉంటాయి,

70% మానవ కార్యకలాపాలు మరియు ఒకరి జీవితంలో శక్తి దహనం రెండు పాదాల ద్వారా జరుగుతుంది.

ఇది మీకు తెలుసా?

ఒక వ్యక్తి చిన్న వయస్సులో ఉన్నప్పుడు, అతన/ఆమె లితొడలు 800 కిలోల చిన్న కారును ఎత్తడానికి తగినంత బలాన్ని కలిగి ఉంటాయి!

పాదము శరీర లోకోమోషన్.

కాళ్లు రెండూ కలిపి మానవ శరీరంలోని 50% నరాలను, 50% రక్తనాళాలను మరియు 50% రక్తం వాటి ద్వారా ప్రవహిస్తున్నాయి.

ఇది శరీరాన్ని కలిపే అతి పెద్ద ప్రసరణ నెట్‌వర్క్.

కాబట్టి రోజూ నడవండి.

ఒకవేళ పాదాలు ఆరోగ్యంగా ఉన్నప్పుడు రక్త ప్రసరణ సజావుగా సాగుతుంది.

కనుక బలమైన కాలు కండరాలు ఉన్న వ్యక్తులు ఖచ్చితంగా బలమైన హృదయాన్ని కలిగి ఉంటారు. ..

కాబట్టి రోజూ నడవండి.

వయస్సు పాదాల నుండి పైకి మొదలవుతుంది

ఒక వ్యక్తి యవ్వనంలో ఉన్నప్పటి కంటే వయస్సు పెరిగే కొద్దీ, మెదడు మరియు కాళ్ల మధ్య సూచనల ప్రసార ఖచ్చితత్వం, వేగం తగ్గుతుంది.

కాబట్టి లిదయచేసి నడవండి.

అదనంగా, బోన్ ఫెర్టిలైజర్ కాల్షియం అని పిలవబడేది కాలక్రమేణా త్వరగా తగ్గి పోతుంది, ఇది వృద్ధులను ఎముక పగుళ్లకు గురి చేస్తుంది.

కాబట్టి రోజూ నడవండి.

వృద్ధులలో ఎముక పగుళ్లు, ముఖ్యంగా మెదడు త్రోంబోసిస్ వంటి ప్రాణాంతక వ్యాధులను సులభంగా ప్రేరేపిస్తాయి.

తొడ ఎముక విరిగిన సంవత్సరంలోపు 15% మంది వృద్ధ రోగులు సాధారణంగా చనిపోతారని మీకు తెలుసా.

ప్రతిరోజూ తప్పకుండా నడవండి.

కాళ్లు వ్యాయామం చేయడం, 60 ఏళ్లు దాటినప్పటికీ, చాలా అలసత్వం కాదు.

కాలంతోపాటు మన పాదాలు/ కాళ్లు క్రమంగా వయస్సు మీద పడుతున్నప్పటికీ, మన పాదాలకు/ కాళ్లకు వ్యాయామం చేయడం అనేది జీవితకాల పని.

10,000 అడుగులు నడవండి.

కాళ్లను క్రమం తప్పకుండా బలోపేతం చేయడం ద్వారా, ఒకరు మరింత వృద్ధాప్యాన్ని నివారించవచ్చు లేదా తగ్గించవచ్చు.

365 రోజులు నడవండి.

దయచేసి మీ కాళ్లకు తగినంత వ్యాయామం అందేలా మరియు మీ కాలి కండరాలు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడానికి

రోజూ కనీసం 30-40 నిమిషాలు నడవండి.

దేశం గర్వించదగ్గ ఆదర్శమూర్తులు సర్వేపల్లి, మదర్ థెరిస్సా

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశ ఔనత్యాన్ని నలుమూలలా వ్యాపింప చేసిన ఆదర్శ మూర్తులు మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ మరియు మదర్ థెరిస్సా అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు వ్యాఖ్యానించారు.

సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, మదర్ థెరిస్సా వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ భీమిలి జోన్ 3వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ ముందుగా ప్రతీ గురువుకు ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు అని చెప్పారు. గౌరవ ప్రథమైన ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి అంచెలంచెలుగా ఎదిగి దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని చేపట్టి ఉపాధ్యాయ వృత్తికే ఎంతో గౌరవం తెచ్చారని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ చేసిన సేవలకు గాను భారతరత్న బిరుదు కూడా ఇచ్చి ఈ దేశం గౌరవించిందని అన్నారు. అందుకే యావత్ దేశమంతా సర్వేపల్లి రాధాక్రిష్ణ జయంతి అయిన సెప్టెంబర్ 5ని ఉపాధ్యాయుల దినోత్సవంగా చేస్తారని గంటా నూకరాజు అన్నారు. అదేవిధంగా మదర్ థెరిస్సా ఈ దేశానికి చేసిన సేవ ప్రతీ భారతీయుడి హృదయాన్ని తాకేవిధంగా ఉంటుందని అన్నారు. మదర్ థెరిస్సా జీవితం ఈ దేశానికి త్యాగం చేసిన త్యాగమూర్తి అని గంటా నూకరాజు అన్నారు. ఎక్కడో యుగోస్లావియాలో పుట్టిన మదర్ థెరిస్సా భారతదేశం పౌరసత్వం తీసుకొని విశిష్టమైన సేవలందించారని అన్నారు. కలకత్తా నగరంలో మురికివాడలో అట్టడుగున ఉన్న పౌరులకు ఎన్నో రకాలుగా సేవలందించారని చెప్పారు. అందుకుగాను మదర్ థెరిస్సాకు ఈ దేశం ఎన్నో బిరుదులతో సత్కరించిందని గంటా నూకరాజు అన్నారు. సర్వేపల్లి, మధర్ జీవితం మనకెంతో ఆదర్శమని గంటా నూకరాజు అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, సంకురుబుక్క జోగారావు, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, పిల్లా తాతారావు, అప్పికొండ నూకరాజు, కె. ఎస్. ఆర్. కృష్ణారావు, జలగడుగుల మురళి, అర్జపాకల గురునాథ్, వియ్యపు పాతురాజు, పైడివల్ల నర్సింగరావు, మట్టా కొండ, కందుల సుందర్ రావు, వాసుపల్లి వంశీ, వాడమొదలు రాంబాబు, లక్ష్మణరావు, దాసరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్యసాయి సేవా సంస్థలలో యువత ప్రాముఖ్యత

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం లో శ్రీ సత్య సాయి సేవా సంస్థల రాష్ట్ర జిల్లా యువజన కో ఆర్డినేటర్లు మరియు జాయింట్ కో ఆర్డినేటర్ల యువజన శిక్షణా శిబిరం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని శ్రీ సత్య సాయి సేవా సంస్థల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఆర్. లక్ష్మణరావు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఆర్ లక్ష్మణ రావు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సంస్థల లో యూత్ ఏవిధంగా ఉండాలి, సంస్థల లో జరుగు అన్ని కార్యక్రమాలలో యూత్ ప్రాముఖ్యత ను వివరించారు. శ్రీ సత్యసాయి గ్రామ సేవలు, జిల్లాలోని సేవా కార్యక్రమాలు, రాష్ట్రస్థాయి సేవా కార్యక్రమాలు, ప్రశాంతి నిలయంలో జరుగు సేవలు మెదలుగు అన్ని విభాగాల లో యూత్ సేవలు ఏ విధంగా చేయాలి ప్రత్యేకంగా యూత్ ను ఉద్దేశించి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారు వివరించిన మార్గదర్శకాలను, సంస్థలో ఆధ్యాత్మిక, విద్యా, వైద్య మరియు సేవా విభాగాలలో యూత్ ఏ విధంగా ముందుకు సాగాలి అనేటువంటి అనేక విషయాల పైన ఈ శిక్షణా శిబిరంలో శిక్షణ అందించడం జరిగినది.

ఈ సందర్భంగా శ్రీ లక్ష్మణ రావు బీద మహిళలు, పురుషులకు గొడుగులు అందచేశారు.

2022 సంవత్సరానికి గానూ యువ ఎకాన్ - రాష్ట్ర, దేశ వ్యాప్తంగా స్వచ్ఛంద సేవల కొరకు మరియు ఏకత్వం దిశగా శ్రీ సత్య సాయి యువత, దేశ ప్రగతి లో మరియు ఘనమైన భారతీయ సాంప్రదాయం, సంస్కృతులను పరిరక్షించడం పట్ల ప్రత్యేక శిక్షణా తరగతులు తో కూడిన ప్రత్యేక కార్యక్రమాన్ని శ్రీ ఆర్ లక్ష్మణ రావు ప్రారంభించారు.

ఈ శిబిరంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కో ఆర్డినేటర్లు, శ్రీ సత్య సాయి విశాఖ జిల్లా అధ్యక్షులు పి ఆర్ ఎస్ ఎస్ నాయుడు , శ్రీ సత్య సాయి సేవా సంస్థల రాష్ట్ర యువత సమన్వయకర్త ప్రదీప్, రాష్ట్ర టెక్నో విభాగం ఇంచార్జ్ రాంప్రసాద్, రాష్ట్ర సేవా విభాగం జాయింట్ సమన్వయకర్త సురేంద్ర, సత్యనారాయణ , విశాఖ జిల్లా సేవా విభాగం సమన్వయకర్త డి రాఘవ రావు, రైల్వే ఏరియా సమితి కన్వీనర్ పి ఆర్ ఎస్ ఎస్ నాయుడు, రాష్ట్రంలో ని అన్ని జిల్లాల నుంచి జిల్లా యువజన సమన్వయకర్తలు శిక్షణా శిబిరంలో పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పెరుగుదలపై ధర్నా

అరకులోయ, (విశాఖ సమాచారమ్): భారత దేశం అంతట బిజెపి పార్టీ కేంద్రం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విఫలమవడం సంవత్సరానికి నిరుద్యోగులకు రెండు కోట్లు ఉద్యోగాలు కల్పిస్తున్న అన్ని పచ్చి అబద్ధం చెప్పిన నరేంద్ర మోడీ. బిజెపి పార్టీకి నిరుద్యోగికి. కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోవడం చాలా దారుణం అలాగే జన్‌ధన్ ఖాతాలో ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు వేస్తానని చాలా మోసం చేసిన బిజెపి పార్టీ వీరి యొక్క అరాచకాలు మతకలహాలు గిరిజనులకు హరిజనులకు మానభంగాలను నిరసిస్తూ. గిరిజనుల హరిజనుల హక్కులు చట్టాలు బిజెపి పార్టీ నిర్వీర్యం చేస్తున్నందుకు నిరసనగా మరియు పెరిగిన నిత్యవసర సరుకులు ధరలు పెట్రోల్ డీజల్ వంటగ్యాస్ కందిపప్పు మంచి నూనె అనేక రకాలైనటువంటి వస్తువుల ధరలు సిమెంట్ ఇనుము ధరలు పెంచడానికి నిరసిస్తూ తదితర అంశాలపై నిరసనకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత గౌరవనీయులు రాహుల్ గాంధీ. ఆధ్వర్యంలో ధిల్లి రాంలీల మైదానం నందు. కాంగ్రెస్ పార్టీ నిరసన మహాధర్నా కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ డాక్టర్ సాకే శైలజానాథ్ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకురాలు పాచిపెంట శాంత కుమారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుమరి కొంతమంది రాష్ట్ర నాయకులు దేశంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

ఫాబ్ ఆధ్వర్యంలో మాజీ సుబేదార్ కి సన్మానం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంతో మంది విద్యార్థులకు ఫిజికల్ ఫిట్నెస్, పర్సనాలిటీ డెవలప్మెంట్ విషయాల్లో నిస్వార్థంగా శిక్షణ ఇస్తున్న విశ్రాంత ఆర్మీ సు సుబెదార్ ఎం.ఎ.ఎన్. రెడ్డి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫాబ్) తరపున చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఫాబ్ ప్రతినిధి సూర్య శ్రీనివాస్ ముసునూరి మాట్లాడుతూ 2014 లో ఆర్మీ నుంచి పదవీ విరమణ పొందిన ఎం.ఎ.ఎన్. రెడ్డి అప్పటినుండి వివిధ సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడమే కాకుండా, కోవిడ్ సమయంలో కొంతమంది మాజీ సైనికులతో కలసి మిలట్రీ సేవాదళం పేరుతో సేవలందించారని అన్నారు. భారత సైనిక దళంలో చేరాలనుకునే విద్యార్థులకు ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు వివిధ అంశాలలో ఉచితంగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నరని చెప్పారు. అంతే కాకుండా వారికోసం వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో మెడికల్ క్యాంపు లు నిర్వహించడంతో పాటు, దాతల సహకారంతో వారికి షూస్ మరియు ట్రాక్ సూట్ వంటివి ఏర్పాటు చేయడం కూడా చేయడం అయిన గొప్పతనానికి నిదర్శనం అని అన్నారు. సన్మాన గ్రహీత ఎం. ఎ. ఎన్. రెడ్డి మాట్లాడుతూ ఆర్మీ నుంచి పదవీ విరమణ పొందిన తరువాత సమాజానికి ఉపయోగపడాలని, మరీ ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులలో దేశ భక్తిని పెంపొందించడంతో పాటు, ఫిజికల్ ఫిట్నెస్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలని ఎం. ఎ. ఎన్. రెడ్డి ఉచిత ఫిజికల్ ఫిట్నెస్ సెంటర్ ప్రారంభించానని, ఇందులో ఇప్పుడు 120 మంది దాకా విద్యార్థులు వున్నారని చెప్పారు. ప్రతీ ఒక్కరూ ఉదయాన్నే లేచి శారీరక వ్యాయామం తప్పక చేయాలని, ఆరోగ్యాన్ని మించిన ఆస్తి లేదని అన్నారు. తను చేసే ఈ కార్యక్రమాన్ని గుర్తించిన ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫాబ్ సభ్యులు, డాక్టర్ లావణ్య కాళ్ళ తదితరులు పాల్గొన్నారు.

13వ వార్డులో అన్నదానం

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జివిఎంసి 13 వ వార్డు జేఎన్‌యూఆర్‌ఎం కాలనీ సైనాపిల్ కాలనీ వద్ద వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సంతర్పణ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కల్లా సత్యనారాయణ పాల్గొని ఆయన చేతుల మీదుగా అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు. ఆయనతో పాటు వైసిపి నాయకులు లంక గోపాల్, కామేష్,రెడ్డి,శ్రీను,రమణ, నారాయణ, పద్మ, గ్రామ అధ్యక్షులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జార్జి క్లబ్ జిమ్ కోచ్ ఎం.ఎన్.ఎస్ కు సత్కారం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గురుపూజత్సవం సందర్భంగా జార్జి క్లబ్ జిమ్ కోచ్ ఎమ్ ఎన్ ఎస్ అప్పారావు కు క్లబ్ సభ్యులు,సోమవారం ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు రిటైర్డ్ ప్రిన్సిపాల్ అప్పల స్వామి నాయ్యుడు, రిటైర్డ్ హెడ్ మాస్టర్ పి విజయబాబులను కూడా క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వరరావు, డాక్టర్ కెటట విష్ణుమూర్తి ముఖ్యయ అతిథులుగా పాల్గొన్నారు .దాడి బుజ్జి (వైఫ్) అధ్వర్యం లో జరిగిన ఈ కార్య క్రమం లో రిటైర్ ప్రిన్సిపల్ అప్పలస్వామి నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ అని అన్నారు. అలాంటి మహా మనిషి జన్మదినం ఈ గురుపూజోత్సవం గా జరుపుకోవడం మనందరి అదృష్టం అన్నారు.అలాంటి మంచి రోజున వివిధ రంగాల నిష్ణాతుల ను గౌరవించుకుంటామన్నారు. అందులో భాగంగా నేడు వ్యాయామ గురువులు ఎం ఎన్ ఎస్ అప్పారావు ను సత్కరించడం చాల సంతోషం అని తెలిపారు. అనంతరం అప్పారావు కు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు, వస్త్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు. సన్మాన గ్రహీత అప్పారావు మాట్లాడుతూ ఈ రోజు మీ అందరి అభిమానానికి చాల సంతోషం గా వుంది అని తెలిపారు.అందుకు పేరు పేరు నా కృతజ్ఞతలు తెలిపారు. మీరు చేసిన ఈ సత్కారాన్ని నా ఉన్నతికి కారుకులైన నా తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జార్జి క్లబ్ ఉపాధ్యకులు చవితిని నర్సింగరావు,సహాయ కార్యదర్శి ఆళ్ల సూర్య రాము కృష్ణ, జిమ్ సభ్యులు పెంటకోట సుబ్రహ్మణ్యం, కోలపర్తి కన్నబాబు,వేగి గౌరీష్ , పాలారపు శ్రీనాథ్ రావు,దాడి ఈశ్వర రావు,ఎమ్.వెంకట్,కే. శేషు, రాపేటి సీతారాం, కాండ్రేగుల వాసు, జి రవి జిమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

13వవార్డులో ఉపాధ్యాయుల దినోత్సవం

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జివిఎంసి పరిధిలో 13వ వార్డులో సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శ్రీ కృష్ణ పురం ప్రభుత్వ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జగనన్న విద్యా కానుక భాగంగా పిల్లలకు స్కూల్ యూనిఫామ్ అందజేశారు .

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురువుల నుంచి నేర్చుకున్న విద్యాబుద్ధులే ప్రతి విల్లవాడికి శ్రీరామరక్ష అని అన్నారు. ప్రతి గురువుని గౌరవించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ దయానంద్ టీచర్లు , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లి వీర్రాజు, మారిక భాస్కర్ రావు, పాంద్రంకి శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల నృత్యాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెంశ్రీ గౌరీ పంచాయతన దేవాలయం లో వినాయక నవరాత్రుల ఉత్సవాలుసందర్భంగా ఆదివారం నిర్వహించినసాంస్కృతిక కార్యక్రమంలో భాగంగానే బుద్ధ గిరిజ స్పందన, నిరి స్పందన నృత్యాలయం బృందం విద్యార్థులచే భరతనాట్యం ప్రదర్శన నిర్వహించడం జరిగింది. చిన్నారులు చేసిన భరత నాట్యంనృత్యాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి .ఈ కార్యక్రమానికి ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు ..కార్యదర్శి బుద్ధ రమణబాజి కోశాధికారి శివ సూర్యనారాయణ ,ఏ ఎల్ ఆర్ నర్సింగ్ రావు,పెంటకోట ఉమామహేశ్వరరావు, పెంటకోట బాలకృష్ణ,అధిక సంఖ్యలో భక్తులు శ్రీ గౌరీ గీత మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టమాటాలను రెగ్యులర్ డైట్‌లో చేర్చండి

పైగా మనం తీసుకునే కొన్ని ఆహార పదార్థాలు బ్లడ్ ప్రెషర్, కొలెస్ట్రాల్ లెవెల్స్, ఇంఫ్లమేషన్ వంటి వాటిపై ప్రభావం చూపిస్తాయి. దీంతో గుండె సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. అయితే గుండె ఆరోగ్యం బాగుండాలంటే ఈ ఆహార పదార్థాలు మీకు బాగా హెల్ప్ అవుతాయి. ఈ ఆహార పదార్థాలను రెగ్యులర్ డైట్‌లో తీసుకుంటే కచ్చితంగా మీ గుండె ఆరోగ్యం బాగుంటుంది. గుండె సమస్యలు కూడా మీ దరి చేరకుండా ఉంటాయి.

ఆకుకూరలు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. తోటకూర మొదలైన ఆకుకూరలు తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం బాగుంటుంది. వీటిలో విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. పైగా విటమిన్ కె కూడా ఎక్కువగా ఉంటుంది. ఇది ఆరోగ్యం బాగుండేలా చేస్తుంది. ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తక్కువగా ఉంటాయని స్టడీస్ ద్వారా తెలుస్తోంది. ఆకుకూరల్లో విటమిన్ కె, నైట్రైట్ ఎక్కువగా ఉంటాయి. కనుక ఇవి బ్లడ్ ప్రెషర్‌ను తగ్గిస్తాయి. గుండె పనితీరు మెరుగయ్యేందుకు సహాయం చేస్తాయి. కాబట్టి రెగ్యులర్‌గా ఆకు కూరల్ని డైట్‌లో తీసుకోవాలి.

హెల్తీ గ్రెయిన్స్ : ఇవి కూడా గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. బార్లీ, ఓట్స్, గోధుమలు వంటి వాటిని మీరు డైట్‌లో తీసుకుంటే కచ్చితంగా గుండె సంబంధిత సమస్యలు దరి చేరకుండా ఉంటాయి. మొక్కల ద్వారా వచ్చే ఆహార పదార్థాలు అధికంగా తీసుకోవడం, సోడియం తగ్గించడం, డెయిరీ ప్రొడక్ట్స్ తక్కువగా తీసుకోవడం చాలా ముఖ్యం. ఇలా వీటిని తీసుకుంటే గుండె సంబంధిత సమస్యలకు దూరంగా ఉండొచ్చు.

బెర్రీస్ : స్ట్రాబెర్రీస్, బ్లూ బెర్రీస్, బ్లాక్ బెర్రీస్ మొదలైన బెర్రీస్‌ని తీసుకుంటే గుండె సంబంధిత సమస్యలు మీ దరిచేరకుండా ఉంటాయి. బెర్రీస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి పైగా బెర్రీస్‌ను తీసుకోవడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇంఫ్లమేషన్ సమస్య నుండి కూడా బయటపడొచ్చు. గుండె పనితీరు కూడా మెరుగ్గా ఉంటుంది. బ్లూ బెర్రీస్‌ను తీసుకోవడం వల్ల సెల్ ఫంక్షన్ బాగుంటుంది. మీరు స్నాక్స్ తీసుకునే సమయంలో బెర్రీస్‌ని ప్రిఫర్ చేయొచ్చు. గుండె సంబంధిత ఎన్నో ప్రమాదాలు రాకుండా మనం బెర్రీస్ ద్వారా జాగ్రత్త పడొచ్చు.

అవకాడో : గుండె ఆరోగ్యానికి అవకాడో కూడా ఎంతో మేలు చేస్తుంది. అవకాడోలో మోనోశాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను తగ్గిస్తాయి. గుండె ఆరోగ్యానికి ఎంతో బాగా ఉపయోగపడతాయి. పైగా అవకాడోలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఒక అవకాడో 975 మిల్లీ గ్రాముల పొటాషియం మనకి లభిస్తుంది. కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గించడానికి అవకాడో సహాయం చేస్తుంది. పైగా బీపీని దూరం చేస్తుంది. కాబట్టి దీన్ని కూడా రెగ్యులర్‌గా తీసుకుంటూ ఉండండి. దీంతో గుండె పనితీరు బాగుంటుంది.

ఫ్యాటీ ఫిష్, ఫిష్ ఆయిల్ : సాల్మన్, టునా మొదలైన చేపలలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం బాగుంటుంది. గుండె సంబంధిత సమస్యలను దూరం చేయడానికి ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉపయోగపడతాయి. ఫిష్ ఆయిల్, ఫ్యాటీ ఫిష్‌ను తీసుకోవడం వల్ల కార్డియో వాస్క్యులర్ సమస్యలు తొలగిపోతాయి. వీటిని తీసుకోవడం వల్ల బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ లెవెల్స్ తగ్గుతాయి. గుండె ఆరోగ్యాన్ని ఫ్యాటీ ఫిష్, ఫిష్ ఆయిల్‌తో ఇంప్రూవ్ చేసుకోవచ్చు. కాబట్టి రెగ్యులర్‌గా తీసుకోండి. దీంతో, గుండె సమస్యలకు దూరంగా ఉండొచ్చు.

వాల్ నట్స్ : వాల్ నట్స్‌లో ఫైబర్ ఉంటాయి. అలాగే మైక్రో న్యూట్రియెంట్స్ మెగ్నీషియం, కాపర్, మాంగనీస్ ఇందులో పుష్కలంగా లభిస్తాయి. వివిధ అనారోగ్య సమస్యల్ని దూరం చేయడానికి వాల్ నట్స్ బాగా హెల్ప్ అవుతాయి. వాల్ నట్స్‌ను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అదే విధంగా బ్లడ్ ప్రెషర్ తగ్గుతుంది. కాబట్టి రెగ్యులర్‌గా వాల్ నట్స్‌ని తీసుకోవడం మంచిది. దీనితో కార్డియో వాస్క్యులర్ హెల్త్ బాగుంటుంది.

బీన్స్ : బీన్స్‌తో గుండె ఆరోగ్యాన్ని మనం ఇంప్రూవ్ చేసుకోవచ్చు. బీన్స్‌ని డైట్‌లో తీసుకోవడం వల్ల గుండె పని తీరు బాగుంటుంది. పైగా బీన్స్ తీసుకోవడం వల్ల బీపీ తగ్గుతుంది. ఇంఫ్లమేషన్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. కాబట్టి రెగ్యులర్‌గా బీన్స్‌ని డైట్‌లో చేర్చుకోవడం మంచిది.

డార్క్ చాక్లెట్ : డార్క్ చాక్లెట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని బాగా ఇంప్రూవ్ చేస్తుంది ఇది. డార్క్ చాక్లెట్‌ని మోడరేషన్‌లో తీసుకుంటే కరోనరీ హార్ట్ డిసీజ్, స్ట్రోక్, డయాబెటిస్ సమస్యలు తగ్గుతాయి. అయితే డార్క్ చాక్లెట్‌లో షుగర్ కూడా ఉంటుంది. కాబట్టి చూసుకు తీసుకోవడం మంచిది.

టమాటాలు : టమాటాలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. టమాటాలను తీసుకోవడం వలన హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షణ లభిస్తుంది. గుండె ఆరోగ్యానికి టమోటాలు బాగా ఉపయోగపడతాయి. హార్ట్ ఎటాక్, స్ట్రోక్ వంటి సమస్యల నుండి బయట పడేస్తుంది టమాటా. టమాటాలు వల్ల అద్భుతమైన లాభాలను మనం పొందవచ్చు కనుక రెగ్యులర్‌గా డైట్‌లో తీసుకోండి.

బాదం : బాదం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. రోజు బాదంని తీసుకోవడం వల్ల అద్భుతమైన లాభాలు పొందొచ్చు.బాదం లో విటమిన్స్ మినరల్స్ ఎక్కువగా ఉంటాయి. గుండె ఆరోగ్యానికి చాలా ఉపయోగపడుతుంది. హృదయ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. బాదంలో ఉండే ఫైబర్, మోనోశాచురేటెడ్ ఫ్యాట్స్ కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. అదే విధంగా బెల్లీ ఫ్యాట్‌ను కూడా తగ్గించుకోవచ్చు.

వెల్లుల్లి : వెల్లుల్లిని మనం వంటల్లో ఎక్కువగా వాడుతూనే ఉంటాం వెల్లుల్లి వల్ల వివిధ రకాల ప్రయోజనాలను పొందొచ్చు. కేవలం రుచి మాత్రమే కాదు వెల్లుల్లి గుండె ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. హై కొలెస్ట్రాల్ లెవల్స్ ఉంటే తగ్గుతాయి. వెల్లుల్లిని డైట్‌లో చేర్చుకోవడం వల్ల బ్లడ్ ప్రెషర్ బాగా తగ్గుతుంది. అలానే వెల్లుల్లి తీసుకోవడం వల్ల ఇతర లాభాలను కూడా మనం పొందొచ్చు.

ఆలివ్ ఆయిల్ : ఆలివ్ ఆయిల్ కూడా గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. గుండె ఆరోగ్యం బాగుండాలంటే ఆలివ్ ఆయిల్‌ను రెగ్యులర్‌గా తీసుకోండి. ఆలివ్ ఆయిల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. అదే విధంగా మోనో అన్సాచురేటెడ్ ఫాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి. ఆలివ్ ఆయిల్ తీసుకోవడం వల్ల బీపీ తగ్గుతుంది. అదే విధంగా గుండె సంబంధిత సమస్యలు దూరం అవుతాయి. ఆలివ్ ఆయిల్ తాలూక ప్రయోజనాలు పొందాలంటే వంటల్లో ఆలివ్ ఆయిల్‌ను ఉపయోగించడం మంచిది.

గింజలు : చియా సీడ్స్, ఫ్లాక్ సీడ్స్ వంటి వాటిలో పోషకాలు నిండుగా ఉంటాయి. గుండె ఆరోగ్యానికి కూడా ఇవి మేలు చేస్తాయి. ఫైబర్, ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇంఫ్లమేషన్, బ్లడ్ ప్రెషర్, కొలెస్ట్రాల్ మొదలైన సమస్యలు ఈ గింజలతో దూరమవుతాయి. ఇలా ఈ గింజలు గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల బ్లడ్ ప్రెషర్ సమస్య నుండి బయట పడొచ్చు. అలానే గుండె ఆరోగ్యం కూడా బాగుంటుంది.

టెన్షన్ తగ్గించే శక్తి ఈ ఆహారాల్లో ఉంది

ప్రతి మనిషిలో మానసిక ఒత్తిడి రావడం సహజమే. కానీ మనము వాటిని నిర్వహిస్తాము. కానీ మానసిక ఒత్తిడిని ఎదుర్కోవడం సాధ్యం కాదు.

మానసిక ఒత్తిడి వల్ల నొప్పి, చిరాకు, కోపం అన్నీ కలిసి వస్తాయి. ఏ పని చెయ్యాలని అనిపించదు, చేసినా ఏకాగ్రత ఉండదు.

అయితే అలాంటి మానసిక ఒత్తిడిని దూరం చేసుకోకపోతే సమస్య తప్పదు. మానసిక ఒత్తిడిని తగ్గించడంలో ధ్యానం చాలా సహాయపడుతుంది మరియు కొన్ని ఆహారాలు మీ మానసిక స్థితిని మార్చడంలో సహాయపడతాయి.

1. బటర్నట్ ఇది అద్భుతమైన కొవ్వు పదార్థంతో కూడిన పండు. ఇందులోని కొవ్వు పదార్థం మోనోశాచురేటెడ్ మరియు ఈ కొవ్వు నిల్వ చేయబడదు, బదులుగా శక్తిగా మారుతుంది. ఈ పండు మనిషి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అలాగే మానసిక ఒత్తిడిని తగ్గించి, సంతోషకరమైన హార్మోన్లను ఉత్పత్తి చేసే పండు ఇది.

గింజలు రోజుకు కొన్ని గింజలు తినడం మొత్తం ఆరోగ్యానికి మంచిది. పిస్తా, వాల్‌నట్‌లు, జీడిపప్పు, బాదంపప్పుల్లో విటమిన్ బి ఎక్కువగా ఉండి మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది.

3. సాల్మన్ ఒత్తిడిని తగ్గించే ఉత్తమమైన ఆహారాలలో సాల్మన్ ఒకటి. ఇందులో ఉండే ఒమేగా కంటెంట్ మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. 100గ్రా సాల్మన్ చేపలో 2000mg ఒమేగా 3 ఫ్యాట్ ఉంటుంది.

4. డార్క్ చాక్లెట్ మీరు పగటిపూట మీ నోటిలో కొంచెం డార్క్ చాక్లెట్ వేసుకుంటే, అది మీ గుండె, మెదడు మరియు మానసిక స్థితికి చాలా మంచిది. డార్క్ చాక్లెట్‌ని నోటిలో వేసుకుంటే డోపమైన్ హార్మోన్ విడుదల అవుతుంది. ఇది సంతోషకరమైన హార్మోన్ మరియు మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది.

వోట్మీల్ మీ డైట్‌లో చేర్చుకోవడానికి ఇది ఉత్తమమైన ఆహారాలలో ఒకటి. ఇది బరువును నియంత్రిస్తుంది, ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది మెదడులో సెరోటోనిన్ హార్మోన్‌ను కూడా ఉత్పత్తి చేస్తుంది. మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కూడా ఈ హార్మోన్ బాగా ఉపయోగపడుతుంది.

పడుకునే ముందు వేడి పాలు తాగడం పడుకునే ముందు ఒక గ్లాసు వేడి పాలు తాగడం మంచి నిద్రకు చాలా సహాయపడుతుంది. వేడి పాలు శరీరానికి రిలాక్సింగ్ ఫీలింగ్ ఇస్తుంది. న్యూట్రిషన్ రీసెర్చ్ అండ్ ప్రాక్టీస్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక నివేదిక ప్రకారం, పాలలో విటమిన్ డి మరియు కాల్షియం ఉన్నాయి, ఇవి కండరాలకు విశ్రాంతినిస్తాయి మరియు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి.

మీ అల్యూమినియం పాత్ర నల్లగా మారిందా..



వంట ఇంట్లో మహిళలకు ఛాలెంజింగ్‌గా అనిపించే పని అంట్లు తోమడం. ముఖ్యంగా మనం తరుచుగా వండుకునే పాత్రలు కొద్దికాలం తర్వాత నల్లగా, జిడ్డుగా మారుతాయి. ఇక ఫ్రైయింగ్ ప్యాన్లు.. నల్లగా మారి చూడటానికే అసహ్యంగా మారతాయి. ఇవి శుభ్రం చేయడం పెద్ద టాస్క్ అనే చెప్పాలి. గిన్నె ఎంత రుద్దినా.. చేతులు అరిగిపోతాయి గానీ.. పాత్రలు ముందులా మారవు. ప్రాతలు క్లీన్ చేయడానికి కొన్ని చిట్కాలు పాటిస్తే.. తక్కువ శ్రమతో.. వాటిని మిలమిలా మెరిపించవచ్చు.

స్టెప్ 1: నల్లగా, జిడ్డుగా మారిన పాత్ర తీసుకుని అందులో 3 గ్లాసుల నీరు పోసి, దానిలో 2 టీస్పూన్ల ఏదైనా డిటర్జెంట్ పౌడర్, 1 టీస్పూన్ ఉప్పు, 1 నిమ్మకాయ రసం వేయండి.

స్టెప్ 2: ఇప్పుడు ఆ నీటిని ఐదు నిమిషాలు మరగనివ్వండి. మంటను పెంచి, పాన్ మూలలకు చేరుకునేలా నీటిని మరిగించండి. ఈ నీటిని ఒక పెద్ద పాత్రలో పోసి.. ఇప్పుడు నల్లగా మారిన పాత్ర వెనుక భాగాన్ని దానిలో ముంచండి. ఇలా 10 నుంచి15 నిమిషాల పాటు ఉంచండి.

స్టెప్ 3: ఇప్పుడు ఆ పాత్రను బయటకు తీయండి. బేకింగ్ సోడా, డిటర్జెంట్ పౌడర్ కలిపి మిశ్రమం తయారు చేసుకోండి. బేకింగ్ సోడా క్లెన్సర్‌గా పని చేస్తుంది. ఈ మిశ్రమంతో పాత్రను స్క్వాండ్ పేపర్‌తో శుభ్రం చేయండి. మీ దగ్గర స్క్వాండ్ పేపర్ లేకపోతే.. సాధారణ స్క్రబ్బరును కూడా ఉపయోగించవచ్చు.

జిడ్డుగా ఉన్న పాత్రలో 1 స్పూన్ బేకింగ్ సోడా, 2 టీస్పూన్ల నిమ్మరసం, 2 కప్పుల వేడి నీటిని వేయండి. తర్వాత స్టీల్ స్క్రబ్బర్‌తో తోమితే.. పాత్ర మిలమిల మెరుస్తుంది.

నల్లగా మారిన పాత్రలో నీరు తీసుకుని, ఉప్పు వేయండి. ఆ నీటిని ఐదు నిమిషాలు మరగనివ్వండి. తర్వాత స్టీల్ స్క్రబ్బర్‌తో శుభ్రం చేస్తే.. కొత్త దానిలా మారుతుంది.

జిడ్డు పాత్రలను, కొత్తవాటిలా మెరిపించడానికి టమాటా పేస్ట్ సహాయపడుతుంది. మీరు శుభ్రం చేయాలనుకుంటున్న పాత్రలో నీరు పోసి, టమాటా పేస్ట్ వేయండి. తర్వాత ఆ నీటిని వేడి చేయండి. ఆ తర్వాత స్క్రబ్బర్‌తో శుభ్రం చేస్తే.. నలుపు పోతుంది.

అల్యూమినియం జిడ్డు వల్ల మాత్రమే కాదు. కొన్నిసార్లు కాలిపోవడం వల్ల కూడా నల్లగా మారుతుంది. అటువంటి పరిస్థితిలో, పాన్ నలుపును తొలగించడానికి, 1 టీస్పూన్ బేకింగ్ సోడాను 2 టీస్పూన్ల నిమ్మరసం కలపండి. గోరువెచ్చని నీటితో స్క్రబ్ చేయండి. దీంతో పాత్రపై నలుపు పోతుంది.

మీ జుట్టు పలుచగా ఉంటుందా

మంచి జుట్టు వల్ల వచ్చే అందం అంతా ఇంతా కాదు. మంచి సిల్కీ హెయిర్ కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అయితే ఒక్కొక్కరికీ ఒక్కో రకమైన జుట్టు ఉంటుంది. దానికి తగినట్లుగా స్టైల్స్ చేసుకుంటే చక్కగా ఉంటుంది.

కొందరికి జుట్టు చాలా సన్నగా ఉంటుంది. ఇలాంటి సన్నని జుట్టు వల్ల ప్లేస్‌లు మరియు మైనస్‌లూ ఉన్నాయి. ఇలాంటి జుట్టు చాలా మృదువుగా ఉంటుంది. జుట్టు తడిస్తే చాలా త్వరగా ఆరిపోతుంది. చక్కనైన స్టైల్స్ గా జుట్టును వాడుకోవచ్చు. అయితే సన్నని జుట్టు ఉన్న వాళ్లు చేయకూడనివి కొన్ని ఉన్నాయి. వాటిని చేయకుండా ఉంటే మీ జుట్టు అందంగా కనిపిస్తుంది. ఆరోగ్యంగా ఉంటుంది.

1. హాట్ స్టైలింగ్ టూల్స్ను ఉపయోగించవద్దు కర్ల్స్ కోసం హాట్ స్టైలింగ్ టూల్స్ ఉపయోగించే ఉంటారు. కానీ సన్నని జుట్టు ఉన్న వారు హాట్ టూల్స్ వాడితే జుట్టు పాడైపోయే ప్రమాదం ఉంటుంది. దీని వల్ల స్టైలు సంగతి అటు ఉంచితే.. జుట్టు చెడిపోతుంది. తప్పనిసరి పరిస్థితిలో హాట్ టూల్స్ వాడాల్సి వస్తే హీట్ ప్రొటెక్టర్లను వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

2. కాటన్ పిల్లోలపై పడుకోవద్దు మంచి నాణ్యమైన పత్తి వాడి చేసిన దిండ్లను వాడినా.. జుట్టు పాడయ్యే ప్రమాదం ఉంటుంది. అందుకోసం పత్తికి బదులుగా సిల్క్ వాడాలని చెబుతున్నారు నిపుణులు. దీని వల్ల జుట్టు పాడవకుండా ఉంటుందని అంటున్నారు. సిల్క్ పిల్లోలు వాడితే జుట్టు విరిగిపోకుండా ఉంటుందని సూచిస్తున్నారు.

3. ఎక్కువ లైటింగ్ కు దూరంగా ఉండాలి జుట్టుకు కొంత హైలైట్స్ వాడటం బాగుంటుంది. దాని వల్ల జుట్టు అందంగా కనిపిస్తుంది. కానీ జుట్టు ఆరోగ్యాన్ని దెబ్బతీసే విధంగా హైలైట్స్ వాడవద్దని చెబుతున్నారు నిపుణులు. సన్నని జుట్టు ఉన్న వారు ఎక్కువగా హైలైట్స్ వాడటం వల్ల జుట్టు పాడవుతుంది.

4. సల్ఫేట్స్ ఉన్న ఉత్పత్తులను వాడొద్దు మీరు హెయిర్ కేర్ ప్రొడక్ట్‌లను కానే సమయంలో వాటి లేబుల్ చదవడం అలవాటు చేసుకోవాలి. వాటిలో ఏయే రసాయనాలు వాడారు.. ఎంత మొత్తంలో వాటిని వాడారు అనేది తెలుసుకోవాలి. సల్ఫేట్స్ ఉన్న ఉత్పత్తులను వాడవద్దు. సల్ఫేట్ లేని షాంపూలను వాడటం వల్ల జుట్టును సంరక్షించుకోవచ్చు. తక్కువ సాంద్రత ఉన్న కండీషనర్ లను ఎంచుకోవడం ఉత్తమం.

5. రోజూ షాంపూ చేయొద్దు రోజూ షాంపూ వాడవద్దు. దీని వల్ల జుట్టు ఆరోగ్యం దెబ్బ తింటుంది. జుట్టపై ఉండే సహజ నూనెలు తొలగిపోతాయి. దీని వల్ల జుట్టు ఎండిపోయి విరిగిపోతుంది. దీని వల్ల జుట్టు అందవిహీనంగా మారుతుంది. అందుకో రెండ్రోజులకోసారి జుట్టును కడగండి. అప్పుడప్పుడు మాత్రమే షాంపూ వాడాలని అంటారు నిపుణులు.

6. బ్లో డ్రైయర్‌ని ఎక్కువగా వాడొద్దు ప్రతి ఒక్కరికీ వెంట్రుకలు నిర్వహించదగినవిగా ఉండేలా గాలిని ఆరిపోయేలా కలిగి ఉండరు. కాబట్టి బ్లో అవ్వటేను పూర్తిగా దాటివేయడం గమ్యత్రైనది. ఇంకా, మీరు సన్నని వెంట్రుకలను కలిగి ఉన్నట్లయితే అది పరిశీలించదగినది కావచ్చు. బ్లో డ్రైయర్ ను ఎక్కువగా వాడటం వల్ల జుట్టు పొడిగా అవుతుంది.

7. టవల్ తో జుట్టు ఆరబెట్టవద్దు మీరు స్నానం చేసి బయటకు వచ్చి మీ తలపై టవల్ రుద్దుకుంటున్నారా? అలా అయితే, జుట్టు చెడిపోవడానికి అదే కారణం కావచ్చు. మీ జుట్టు పొడిబారడానికి గుడ్డ (పాత టీ-షర్టు లేదా మైక్రో ఫైబర్ టవల్ వంటివి) ఉపయోగించడం మంచిది.

8. గట్టిగా జడ వేయడ్డు మీరు సన్నని వెంట్రుకలతో గట్టిగా జడ వేయాలనుకోవద్దు. బిగుతైన పోని టెయిల్స్, బ్రెయిడ్ లకు దూరంగా ఉండాలని. జుట్టును గట్టిగా పట్టి లాగడం వల్ల వెంట్రుకల మొదలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది.

9. ఎక్కువ ఉత్పత్తులను వాడొద్దు సన్నని వెంట్రుకలు సహజంగా కొంచెం లింప్‌గా ఉంటాయి. కాబట్టి మీరు అధిక ఉత్పత్తితో దానిని తగ్గించకూడదు. చాలా ఎక్కువ నూనెలు వాడటం వల్ల జుట్టు జిడ్డుగా మారుతుంది.

10. పొడిగా ఉన్న జుట్టును కత్తిరించవద్దు జుట్టు తడిగా ఉన్నప్పుడు మాత్రమే కత్తిరించాలని అంటున్నారు హెయిర్ స్టైలిస్ట్ నిపుణులు. దీని వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయని చెబుతున్నారు. జుట్టును కొద్దిగా తడిగా చేసిన మీకు కావాల్సినంత వరకు కట్ చేసుకోవాలని.. జుట్టు ఆరిన తర్వాత పైపైన మరోసారి కత్తిరించుకోవాలని చెబుతున్నారు.

బొప్పాయిలో ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు



సాధారణంగా అనారోగ్యానికి గురైనప్పుడు ఎక్కువగా పండ్లు తింటుంటాం. ప్రత్యేకించి బొప్పాయి ఆ పండ్లలో కచ్చితంగా ఉండాల్సిందే. బొప్పాయిలో అంతులేని ఆరోగ్య ప్రయోజనాలు దాగున్నాయంటారు.

బొప్పాయిలో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అంతులేనివనే చెప్పాలి. మెరుగైన ఆరోగ్యం కోసం బొప్పాయి తీసుకోవడమనేది అనాదిగా వస్తున్నదే. ఆయుర్వేదంలో కూడా బొప్పాయి ప్రయోజనాలు చాలానే ఉన్నాయి. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ సి ఇంకా ఇతర పోషక పదార్థాలు పుష్కలంగా ఉన్నాయి. బొప్పాయిలో తక్కువ కేలరీలు, ఎక్కువ పోషకాలుండటం విశేషం. ఇందులో విటమిన్లతో పాటు మెగ్నీషియం, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, మాంగనీస్ వంటి మినరల్స్ ఉన్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఎక్కువగా ఉన్నాయి.

హార్ట్ ఎటాక్ నుంచి సంరక్షణ : బొప్పాయిలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కొలెస్ట్రాల్ తగ్గించేందుకు దోహదపడతాయి. బొప్పాయిలో ఉండే ఫోలేట్ కారణంగా రక్త నాళాలు పాడవకుండా ఉంటాయి. బొప్పాయి తినడం వల్ల గుండె సంబంధిత వ్యాధుల ముప్పు తగ్గుతుంది. బొప్పాయిలో ఉండే పొటాషియం మొత్తం జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఫలితంగా వ్యాధుల ముప్పు తగ్గుతుంది.

డయాబెటిస్ రోగుల ప్రయోజనం: డయాబెటిస్ రోగులు చాలాపరకూ పండ్లను తినకూడదు. ఎందుకంటే చాలా పండ్లకు గ్లైసెమిక్ ఇండెక్స్ అధికంగా ఉంటుంది.

ఈ పరిస్థితుల్లో పండ్లు తింటే షుగర్ లెవెల్స్ ఇంకా పెరుగుతాయి. బొప్పాయిలో మాత్రం గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అందుకే డయాబెటిక్ రోగులు బొప్పాయి హాయిగా తినవచ్చు. బొప్పాయిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ మధుమేహ వ్యాధిగ్రస్తులకు లాభదాయకం.

ఇమ్యూనిటీ బూస్ట్ : బొప్పాయి తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఏ ఎక్కువగా ఉండటం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఇక బొప్పాయితో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. జీర్ణక్రియ సరిగ్గా లేకపోతే..వివిధ రకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. బొప్పాయి జీర్ణక్రియకు బాగా ఉపయోగపడుతుంది. పచ్చి బొప్పాయి తినడం వల్ల జీర్ణక్రియ బలోపేతమౌతుంది. మల బద్ధకం, గ్యాస్ వంటి సమస్యలు దూరమౌతాయి.

ఎనిమియాకు చెక్: బొప్పాయిలో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల ఎనిమియా వంటి వ్యాధుల్లో ఔషధంగా పనిచేస్తుంది. ప్రతిరోజూ తినడం వల్ల ఊపిరితిత్తులు బలంగా ఉంటాయి. శ్వాస సంబంధిత సమస్యలు దూరమౌతాయి. బొప్పాయితో ఊపిరితిత్తుల్లోని ఇన్‌ఫెక్షన్ తగ్గుతుంది. బొప్పాయిలో ఉండే విటమిన్ కే ఎముకల్లోని కాల్షియం కొరతను తీరుస్తుంది. బొప్పాయి తినడం వల్ల ఎముకలకు సంబంధించిన నొప్పులు, జాయింట్ పెయిన్స్, ఆర్థ్రైటిస్ వ్యాధులు దూరమౌతాయి.

ఉసిరి మధుమేహానికి దివ్య ఔషధం

ఉసిరి ఉపయోగాలు వింటుంటే ఆశ్చర్యమేస్తుంది. తల వెంట్రుకల్నిండి..కాలి గోటి వరకూ..ఇమ్యూనిటీ సైతం పంచుకుంది ఉసిరి. డయాబెటిస్ రోగులకు ఉసిరి ఎంతవరకూ లాభం చేకూరుస్తుందో తెలుసుకుందాం.

విటమిన్ సి సమృద్ధిగా లభించే ఏకైక పదార్థం ఉసిరికాయలు. ఉసిరి ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. తల వెంట్రుకల్నిండి ఇమ్యూనిటీ వరకూ ఉసిరి తినడం వల్ల అద్భుత ప్రయోజనాలు కలుగుతాయి. అటు డయాబెటిస్ రోగులకు కూడా ఉసిరి వల్ల బ్లడ్ షుగర్ నియంత్రణలో ఉంటుంది. డయాబెటిస్ రోగులో హఠాత్తుగా కన్పించే స్పైక్స్‌ను ఉసిరి నియంత్రిస్తుంది. దాంతోపాటు డయాబెటిస్ రోగుల్లో మెటబోలిజంను మెరుగుపరుస్తుంది. ఇతర అనారోగ్య సమస్యల్ని దూరం చేస్తుంది.

ముందుగా 7-8 ఉసిరికాయల్ని తీసుకుని ఉడికించాలి. చల్లారిన తరువాత గింజలు వేరు చేయాలి. ఇప్పుడు 4-5 వెల్లుల్లి రెమ్మలు, 1-2 పచ్చిమిర్చి తీసుకుని పావ్‌పై వేడి చేసి..దంచి పెట్టుకోవాలి. ఉడికించిన ఉసిరి ముక్కల్లో దంచిన వెల్లుల్లి, పచ్చిమిర్చి కలిపి బాగా మిక్స్ చేయాలి. ఇందులో ఒక స్పూన్ గానుగ నూనె కలపాలి. చివరిగా కొద్దిగా ఉప్పు, కొత్తిమీర వేసి తినాలి.

మధుమేహం అనేది చాలా ప్రమాదకరమైంది. ఎప్పటికప్పుడు నియంత్రణలో ఉంచుకోవాలి. ఉసిరిని మామూలుగా తినేకంటే ఇలా ఉసిరి తాలింపుగా తీసుకుంటే..కళ్లపై డయాబెటిస్ ప్రభావం తగ్గుతుంది. ఇతర అనారోగ్య సమస్యల్ని కూడా దూరం చేస్తుంది. ఉసిరి తాలింపులో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల డయాబెటిస్ రోగుల్లో కన్పించే కడుపు సంబంధిత సమస్యలు దూరమౌతాయి. క్రమం తప్పకుండా ఉసిరి తాలింపు తీసుకోవడం వల్ల బాడీ మెటబోలిజం మెరుగౌతుంది. మలబద్ధకం సమస్య కూడా ఉండదు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఆచార్యులు మాస్టారు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్‌గా పనిచేస్తున్న ఎన్‌వీఎస్ ఆచార్యులు సోమవారం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. విజయవాడలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ సభలో సీఎం జగన్, ఆచార్యులు మాస్టారుకు మెమొంటో, ప్రశంసాపత్రం, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఆచార్యులు మాస్టారు మాట్లాడుతూ సీఎం చేతులు మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు మరింత బాధ్యత పెంచిందని అభిప్రాయపడ్డారు.

కె.వెంకటాపురంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా, కోట ఉరట్ల మండలం, కె.వెంకటాపురంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి స్థానిక రఘురామ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నానాజి పూలమాలవేసి నివాళులర్పించారు. ఒక ఉపాధ్యాయుడు విద్యార్థి జీవితానికి వెలుగునిస్తాడని ప్రతి ఒక్కరు చదువుకోవాలని కోరారు. అనంతరం 'అందరూ చదవాలి అందరూ ఎదగాలి' అని నినాదాలు చేస్తూ గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

జీవిత బీమా సంస్థ ఏజెంట్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): అనేక సంవత్సరాలుగా ప్రజలకు జీవిత బీమా శాఖ అందిస్తు ప్రపంచంలోనే ఉన్నత స్థానాన్ని పొందిన జీవిత బీమా సంస్థ యాజమాన్యం అంత గొప్ప స్థాయికి తీసుకెళ్లిన ఏజెంట్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జీవిత బీమా ఏజెంట్ల ఫెడరేషన్ కాకినాడ శాఖ అధ్యక్షులు వంగా త్రిమూర్తులు కోరారు. లియాఫీ కేంద్ర నాయకుల పిలుపుమేరకు కాకినాడ ప్రధాన శాఖ జీవిత బీమా సంస్థ కార్యాలయంలో లావాదేవీలు జరపకుండా ధర్నా చేస్తూ స్తంభింపజేశారు. అలాగే ఈరోజు దేవవ్రత్తంగా జీవిత బీమా సంస్థ కార్యాలయాల్లో లావాదేవీలు స్తంభింపచేయడం జరుగుతుందని అన్నారు. ఏజెంట్ల సమస్యలు మిడిక్లైమ్, గ్రూప్ ఇన్సూరెన్స్, గ్రాట్యూటీ పెంచాలని అలాగే బీమా సంస్థ పాలసీదారుల బోనస్ లు పెంచాలని, పాలసీలపై జిఎస్టి తొలగించాలని కోరుతూ అందుకు ఏజెంట్లు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. మా కోరికలు తీరేవరకు ఈ ధర్నాలు ఆగవని,కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. బీమా సంస్థ యజమాన్యం వెంటనే కలగజేసుకుని సమస్యలను పరిష్కరించాలని అంతవరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. ఈరోజు కార్యక్రమంలో వంగా త్రిమూర్తులతో పాటు దేవత పుత్రరావు, సెక్రటరీ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ 1వ వార్డ్ కాలువ సమస్య పరిష్కరించిన నాయకులు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసి 1వ వార్డు బంగ్లామెట్ట బాయ్స్ హాస్టల్ దగ్గర చాలా రోజులుగా పున్న కాలువ సమస్య. స్థానిక శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవతో భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ ముత్తంశెట్టి మహేష్ గారు,కార్పొరేటర్ అక్కరమాని రామునాయుడు ఆధ్వర్యంలో సమస్య పరిష్కరించబడింది. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రెసిడెంట్ జగ్గుపల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి వెంపాడ రమణ,పందిరి విజయ్,తమ్మిన నర్సింగ్, ప్రచారకమిటీ అధ్యక్షుడు తమ్మిన అశోక్,చిల్ల భాస్కర్ రెడ్డి,చిల్ల సూర్యనారాయణ,ఏ.ఈ సుమన్,శానిటరీ ఇనస్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సాక్షర భారత్ విసిఓలకి ఇచ్చిన హామీ అమలు చేయాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): సాక్షర భారత్ గ్రామ సమన్వయకర్తలకి అధికారంలోకి రాగానే న్యాయం చేస్తానని విజయనగరం జిల్లాలో పాదయాత్ర చేసిన సందర్భంలో విసిఓ లతో కలిసి నడిచి విజయనగరంలో సహ పార్వతీపురం, సాలూరు, కురుపాం, పాలకొండ నియోజకవర్గాల్లో జరిగిన ముఖ్యమంత్రి పదవీ సంకల్ప యాత్ర బహిరంగ సభల్లో ఇచ్చిన హామీని తుంగలోకి తొక్కి గ్రామ సమన్వయకర్తలకి తీవ్రమైన అన్యాయం చేశారని ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ సాక్షర భారత్ విసిఓ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బుగత అశోక్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సాక్షర భారత్ లో గ్రామాల్లో సేవలందించిన గ్రామ సమన్వయకర్తలు వి.సి.ఓ లకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని సోమవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ సాక్షర భారత్ విసిఓ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) పార్వతీపురం మన్యం జిల్లా కార్యాలయం దగ్గర నిరసన ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ గార్కి వినతిపత్రం అందజేశారు. అనంతరం బుగత అశోక్ మీడియాతో మాట్లాడుతూ సాక్షర భారత్ గ్రామ సమన్వయకర్తలు విద్యావ్యాప్తికి వారధులు, సమాజ ప్రగతికి రథసారథులు, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే సంధాన కర్తలు, చీకటిలో మగ్గుతున్న సమాజాన్ని వెలుగు వైపు పయనింపచేయలన్న బృహత్తర కార్యక్రమాన్ని భుజాన ఎత్తుకుని నేడు అంధకారంలో కూరుకుపోయి గత ప్రభుత్వ ఉత్తర్వుల వెన్నుపోటుతో ఉద్యోగాలు, ఉపాధి కోల్పోయి అత్యంత దయనీయ స్థితిలో నేడు కాలం గడుపుతూ నేడు అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం అదుకుని న్యాయం చేస్తుందని ఆశగా ఎదురుచూస్తున్న విసిఓ లని రోడ్డున పడేసి ఎమ్.సి.ఓ లకి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చి తీవ్రమైన నమ్మక ద్రోహం జగన్మోహన్ రెడ్డి చేశారని బుగత అశోక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కోసం 2010 వ సంవత్సరం లో కేంద్ర ప్రభుత్వం సాక్షర భారత్ కార్యక్రమం ప్రారంభించింది. దీని అమలు కోసం రాష్ట్రంలో ప్రతి గ్రామపంచాయతీలో ఇద్దరు సాక్షర భారత్ సమన్వయకర్తలను నెలకి కేవలం 2000 వేల రూపాయిలు మాత్రమే గౌరవవేతనం ఇచ్చి నియమించడం జరిగిందన్నారు. వాళ్ళు రాత్రి బడులు నిర్వహించడంతో పాటు గ్రామంలో ప్రజలకి వి.ఆర్.ఓ అందించే అన్ని సేవలు గ్రామ సమన్వయకర్తలు అందించేవారన్నారు. ఒకరకంగా అయా మండల స్థాయి అధికారులందరూ విసిఓ లతో గొడ్డు చాకిరి చేయించేవారని తెలిపారు. అయితే గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో 2018 మార్చి 31 నుంచి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా నిలిపివేసి మూడు నెలల తరువాత జూన్ లో 600 మెమో ప్రకారం ఉత్తర్వులు జారీ చేయడంతో చిరు ఉద్యోగులు చిగురుటాకులా తల్లడిల్లిపోయారన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో సుమారు 20 వేల మంది, ఉమ్మడి విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలలో సుమారు 2000 వందల మంది గ్రామ పంచాయతీ సమన్వయకర్తలు ఉద్యోగం ఉపాధి కోల్పోయి రోడ్డున పడేసిన పాపం మీకు కూడా తగులుతుందని మండిపడ్డారు. అప్పటికే చంద్రబాబు ప్రభుత్వం వాళ్ళకి ఒక ఏడాది జీతాలు బకాయి చెల్లించకపోవడం వలన గ్రామపంచాయతీ సమన్వయకర్తల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిపోయిందన్నారు. ఆనాటి నుంచి వీధినపడ్డ సమన్వయకర్తలంతా ఏఐటీయూసీ నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందన్నారు. అదే సమయంలో అప్పటి శాసనసభ ప్రతిపక్ష నేత, వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విజయనగరం జిల్లాలో చేసిన పాదయాత్రలో సాక్షర భారత్ గ్రామ సమన్వయ కర్తలు ఎక్కడికక్కడ అతనితో కలిసి అడుగులు వేస్తూ వారి బాధలను, కష్టాలను చెప్పుకున్నారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించి మీ అందరికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో సమన్వయకర్తలందరు ఎన్నో ఆశలు పెట్టుకుని వారి సర్వేసుల వయస్సులు పెరిగిపోతున్నా జగన్మోహన్ రెడ్డి చేస్తారేమో అని ఎదురుచూస్తున్నారు కాబట్టి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మీరు తక్షణమే ఎమ్.సి.ఓ లకి ఇచ్చిన మాదిరిగానే వి.సి.ఓ లకి కూడా ఉద్యోగాలు ఇచ్చి హామీని అమలు చేసి న్యాయం చేయాలని లేనియెడల ఏఐటీయూసీ నేతృత్వంలో ఉద్యమబాటే వాళ్ళకి శరణ్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వి.సి.ఓ లందరిని ఐక్యం చేసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.సూరయ్య, జిల్లా సమితి సభ్యులు ఎస్.దుర్గారావు లు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆర్. పాండురంగ నాయుడు, ఎమ్.ప్రకాష్, ఎస్. అప్పలనాయుడు, వి.వెంకటరమణ, ఎస్.సుధాకర్ రాజు, బి.గౌరీశంకర్, ఏ.నాగమణి, బి.అనురాధ, వైలక్ష్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు ఐడికి ఆధార్ కార్డు లింక్ చేస్తున్న బూత్‌లను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): ఓటర్ ఐడికి ఆధార్‌కార్డు అనుసంధానం చేయుటకు ప్రత్యేకమైన స్పెషల్ డ్రైవ్ ప్రతి పోలింగ్ బూత్‌నందు నిర్వహించడం జరిగింది. దాన్ని పర్యవేక్షించుటకు నర్సీపట్నం సబ్ కలెక్టర్‌భవాని శంకర్ కొన్ని బూతులకు వెళ్లి ఎలా జరుగుతుందో అన్నది పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న వారందరూ తప్పనిసరిగా ఆధార్ నెంబరు ఓటరు ఐడికి లింక్ చేసుకోవాలని అన్నారు. అక్కడ ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉన్నారు.

ప్రేరణ కల్పించండి... సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దండి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): ప్రేరణ కల్పించండి... సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దండి...అని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు ఉన్నత లక్ష్యాల కోసం పనిచేయడమే కాకుండా భావిభారత పౌరులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చి దిద్దాలని కోరారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గిరి మిత్ర సమావేశ మందిరంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో సోమ వారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను జిల్లా కలెక్టర్ ప్రధానం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రేరణ కల్పించారని ఐ.ఏ.ఎస్ అధికారి కాగలిగానన్నారు. ఐ.ఏ.ఎస్ అధికారిగా ప్రజలకు మేలు చేయవచ్చని నా ఉపాధ్యాయుల మార్గదర్శకం చేయడంతో ఐ.ఏ.ఎస్ అధికారి కాగలిగాను అన్నారు. సమాజానికి మార్గదర్శకులుగా, ప్రామాణిక విద్యకు చిరునామాగా ఉపాధ్యాయులు నిలవాలని సూచించారు. ఉన్నత విలువలకు పాఠశాల ప్రథమ సోపానం కావాలని పిలుపునిచ్చారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారని ఆయన పేర్కొన్నారు. మహాత్మా గాంధీజి, రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి మహనీయులు కీర్తించారని చెప్పారు. రాధాకృష్ణన్ స్ఫూర్తితో జిల్లాలో ఆదర్శాలకు మారుపేరుగా ఉపాధ్యాయులు నిలవాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయులకు సమస్యలు ఉంటే పరిష్కారానికి సహకరిస్తామని చెప్పారు. అందరూ మనయాన్ని అనుసరించాలని, విద్యార్థులకు సిలబస్ సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వం ముఖ గుర్తింపు హాజరును ప్రవేశ పెట్టిందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ఉపాధ్యాయులు ముఖ హాజరుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బాధ్యతాయుతమైన ఉపాధ్యాయులుగా సమాజానికి దిశాదశ నిర్దేశం చేయడంలో క్రియాశీలకంగా వ్యవహరించాలని ఆయన అన్నారు. కొన్ని విద్యా సంస్థలలో బాలికల పట్ల వివక్ష, లైంగిక వేధింపులు జరుగుతున్నాయని, అటువంటి సంఘటనలలో ఉపాధ్యాయులు కూడా భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. జిల్లాలో అటువంటి సంఘటనలు జరగకుండా ఉపాధ్యాయులు నిబద్ధతతో వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అటువంటి కార్యకలాపాలు చోటు చేసుకొనుటకు అవకాశం ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్వతీపురం మునిసిపల్ చైర్ పర్సన్ బి.గౌరీశ్వరి, జిల్లా విద్యా శాఖ అధికారి పి. బ్రహ్మాజి రావు, జిల్లా వృత్తి విద్యా శాఖ అధికారి డి. మంజుల వీణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయ గౌరి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మీలో ఎంతమందికి తెలుసు...

ప్ర: భారత విభజన ఎన్ని సార్లు జరిగింది?

సమాధానం- బ్రిటిష్ పాలనలో 61 సంవత్సరాలలో ఏడు సార్లు.

1876లో ఆఫ్ఘనిస్తాన్ భారతదేశం నుండి విడిపోయింది,

1904లో నేపాల్, 1906లో భూటాన్, 1907లో టిబెట్, 1935లో శ్రీలంక, 1937లో మయన్మార్ (బర్మా) మరియు 1947లో పాకిస్తాన్.

అఖండ భారత విభజన: అఖండ భారతదేశం హిమాలయాల నుండి హిందూ మహాసముద్రం వరకు మరియు ఇరాన్ నుండి ఇండోనేషియా వరకు విస్తరించింది. 1857లో భారతదేశ వైశాల్యం 83 లక్షల చదరపు కిలోమీటర్లు, ప్రస్తుతం 33 లక్షల చదరపు కిలోమీటర్లు.

శ్రీలంక: 1935లో బ్రిటిష్ వారు శ్రీలంకను భారతదేశం నుండి వేరు చేశారు. శ్రీలంక యొక్క పాత పేరు సిన్హాలీదీప్. సిన్హాలీప్ పేరు తరువాత సిలోన్గా మార్చబడింది. అశోక చక్రవర్తి కాలంలో శ్రీలంక పేరు తామ్రపర్ణి. అశోక చక్రవర్తి కుమారుడు మహేంద్ర మరియు కుమార్తె సంఘమిత్ర బౌద్ధమత ప్రచారం కోసం శ్రీలంక వెళ్లారు. శ్రీలంక జన్మ భారతదేశంలో ఒక భాగం.

అఫ్ఘనిస్తాన్: అఫ్ఘనిస్తాన్ యొక్క పురాతన పేరు అఫ్గానిస్థాన్ మరియు కాందహార్ పేరు గాంధార. అఫ్ఘనిస్తాన్ శైవ దేశం. మహాభారతంలో వివరించిన గాంధారం అఫ్ఘనిస్తాన్‌లో ఉంది, ఇక్కడ కౌరవుల తల్లి గాంధారి మరియు మామ శకుని. పాకిస్తాన్ పాలన వరకు కాందహార్ అంటే గాంధార వర్షన కనుగొనబడింది. ఇది భారతదేశంలో ఒక భాగం. 1876లో రష్యా మరియు బ్రిటిష్ మధ్య గండమాక్ ఒప్పందం జరిగింది. ఒప్పందం తరువాత, అఫ్ఘనిస్తాన్ ప్రత్యేక దేశంగా అంగీకరించబడింది.

మయన్మార్ (బర్మా) : మయన్మార్ (బర్మా) యొక్క ప్రాచీన పేరు బ్రహ్మదేశ్. 1937లో మయన్మార్ అంటే బర్మాకు ప్రత్యేక దేశం గుర్తింపును బ్రిటిష్ వారు ఇచ్చారు. పురాతన కాలంలో, హిందూ రాజు ఆనందవ్రత ఇక్కడ పరిపాలించేవాడు.

నేపాల్ : నేపాల్‌ను పురాతన కాలంలో దేవధర్ అని పిలిచేవారు. బుద్ధ భగవానుడు లుంబినీలో మరియు తల్లి సీత నేడు నేపాల్‌లోని జనక్‌పూర్‌లో జన్మించారు. నేపాల్‌ను 1904లో బ్రిటిష్ వారు ప్రత్యేక దేశంగా చేశారు. నేపాల్‌ను హిందూ దేశమైన నేపాల్ అని పిలిచేవారు. నేపాల్‌ను హిందూ రాష్ట్ర నేపాల్ అని పిలుస్తారు. కొన్నేళ్ల క్రితం వరకు నేపాల్ రాజును నేపాల్ నరేష్ అని పిలిచేవారు. నేపాల్‌లో 81 శాతం హిందువులు మరియు 9% బౌద్ధులు ఉన్నారు. అశోక చక్రవర్తి మరియు సముద్రగుప్తుల పాలనలో నేపాల్ భారతదేశంలో అంతర్భాగంగా ఉంది. 1951లో నేపాల్ మహారాజా త్రిభువన్ సింగ్ అప్పటి భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకి నేపాల్‌ను భారతదేశంలో విలీనం చేయాలని విజ్ఞప్తి చేశారు, అయితే జవహర్‌లాల్ నెహ్రూ ఆ ప్రతిపాదనను తిరస్కరించారు.

థాయిలాండ్ : థాయిలాండ్‌ను 1939 వరకు సయం అని పిలిచేవారు. ప్రధాన నగరాలు అయోధ్య, శ్రీ విజయ్ మొదలైనవి. శ్యామ్‌లో బౌద్ధ దేవాలయాల నిర్మాణం మూడవ శతాబ్దంలో ప్రారంభమైంది. నేటికీ ఈ దేశంలో అనేక శివాలయాలు ఉన్నాయి. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో వందలాది హిందూ దేవాలయాలు కూడా ఉన్నాయి.

కంబోడియా : కంబోడియా సంస్కృత పేరు కాంబోజ్ నుండి ఉద్భవించింది, ఇది అవిచ్ఛిన్న భారతదేశంలో భాగమైంది. భారత సంతతికి చెందిన కౌండిన్య రాజవంశం మొదటి శతాబ్దం నుండే ఇక్కడ పరిపాలించింది. ఇక్కడి ప్రజలు శివ, విష్ణు, బుద్ధుడిని పూజించేవారు. జాతీయ భాష సంస్కృతం. నేటికీ కంబోడియాలో చెట్, విశాఖ, ఆషాఢ వంటి భారతీయ నెలల పేర్లను వాడుతున్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన అంకోర్వాట్ దేవాలయం విష్ణువుకు అంకితం చేయబడింది, దీనిని హిందూ రాజు సూర్యదేవ్ వర్మన్ నిర్మించారు. ఆలయ గోడలపై రామాయణం మరియు మహాభారతాలకు సంబంధించిన చిత్రాలు ఉన్నాయి. అంకోర్వాట్ యొక్క పురాతన పేరు యశోధర్పూర్.

వియత్నాం: వియత్నాం యొక్క పురాతన పేరు చంపదేశ్ మరియు దాని ప్రధాన నగరాలు ఇంద్రాపూర్, అమరావతి మరియు విజయ్. అనేక శివ, లక్ష్మి, పార్వతి మరియు సరస్వతి ఆలయాలు ఇప్పటికీ ఇక్కడ కనిపిస్తాయి. ఇక్కడ శివలింగాన్ని కూడా పూజించారు. ప్రజలు మొదట శైవులు అయిన చాం అని పిలిచేవారు.

మలేషియా : మలేషియా యొక్క పురాతన పేరు మలయ్ దేశ్, ఇది సంస్కృత పదం, దీని అర్థం పర్వతాల దేశం. మలేషియా రామాయణం మరియు రఘువంశంలో కూడా వివరించబడింది. మలయ్‌లో శైవమతం ఆచరించబడింది. దుర్గాదేవిని, గణేశుడిని పూజించారు. ఇక్కడ ప్రధాన లిపి బ్రాహ్మీ మరియు సంస్కృతం ప్రధాన భాష.

ఇండోనేషియా : ఇండోనేషియా యొక్క పురాతన పేరు దీపాంతర్ భారత్, ఇది పురాణాలలో కూడా ప్రస్తావించబడింది. దీపాంతర్ భారత్ అంటే భారతదేశం అంతటా ఉన్న సముద్రం. అది హిందూ రాజుల రాజ్యం. అతిపెద్ద శివాలయం జావా ద్వీపంలో ఉండేది. దేవాలయాలు ప్రధానంగా రాముడు మరియు కృష్ణుడితో చెక్కబడ్డాయి. భువనకోష్ సంస్కృతంలోని 525 శ్లోకాలతో కూడిన పురాతన గ్రంథం.

ఇండోనేషియాలోని ప్రముఖ సంస్థల పేర్లు లేదా నినాదాలు ఇప్పటికీ సంస్కృతంలో ఉన్నాయి. ఇండోనేషియా పోలీస్ అకాడమీ - ధర్మ బీజక్షణ క్షత్రియ, ఇండోనేషియా జాతీయ సాయుధ దళాలు - త్రి ధర్మ ఏక్ కర్మ, ఇండోనేషియా ఎయిర్‌లైన్స్ - గరుడ ఎయిర్‌లైన్స్, ఇండోనేషియా సైరా వ్యవహారాల మంత్రిత్వ శాఖ - చరక్ భువన్, ఇండోనేషియా ఆర్థిక మంత్రిత్వ శాఖ - నగర్ ధన్ రక్ష, ఇండోనేషియా సుప్రీం కోర్ట్ - ధర్మ యుక్తి.

టిబెట్ : టిబెట్ యొక్క పురాతన పేరు త్రివిష్టం, ఇది రెండు భాగాలుగా విభజించబడింది. 1907లో చైనీస్ మరియు బ్రిటిష్ మధ్య జరిగిన ఒప్పందం తర్వాత ఒక భాగం చైనాకు మరియు మరొకటి లామాకు ఇవ్వబడింది. 1954లో, భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చైనా ప్రజలకు తన సంఘీభావాన్ని తెలియజేయడానికి టిబెట్‌ను చైనాలో భాగంగా అంగీకరించారు.

భూటాన్ : భూటాన్‌ను 1906లో బ్రిటిష్ వారు భారతదేశం నుండి వేరు చేసి ప్రత్యేక దేశంగా గుర్తించారు. భూటాన్ సంస్కృత పదం భూ ఉత్థాన్ నుండి ఉద్భవించింది, దీని అర్థం ఎత్తైన ప్రదేశం.

పాకిస్తాన్ : ఆగస్టు 14, 1947న బ్రిటిష్ వారిచే భారతదేశ విభజన జరిగింది మరియు పాకిస్తాన్ తూర్పు పాకిస్తాన్ మరియు పశ్చిమ పాకిస్తాన్‌గా ఉనికిలోకి వచ్చింది. మహ్మద్ అలీ జిన్నా 1940 నుండి మతం ప్రాతిపదికన ప్రత్యేక దేశం కావాలని డిమాండ్ చేస్తున్నారు, అది తరువాత పాకిస్తాన్‌గా మారింది. 1971లో భారత్ సహకారంతో పాకిస్థాన్ మళ్లీ విడిపోయి బంగ్లాదేశ్ ఉనికిలోకి వచ్చింది. పాకిస్తాన్ మరియు బంగ్లాదేశ్ భారతదేశంలోని భాగాలు.

ప్రజా సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కారం చూపాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చే వినతులను పూర్తిస్థాయిలో పరిష్కరించి వారిలో సంతృప్త స్థాయి పెంచాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమం లో కలక్టర్ తోపాటు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఐ టి డి ఎ పీవో సురేష్ వినతులను స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి 78 వినతులు అందాయి. ఎక్కువగా భూ సమస్యలు, సామాజిక పింఛన్లు మంజూరు, ఉపాధి కల్పించాలని అర్జీలు అందించారు.

జియ్యమ్మవలస పంచాయితీ లోని జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో అవినీతి,అక్రమాలు జరిగినందున సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు అర్జీ అందజేశారు.

నిర్మించుకున్న మినీ గోకులం బిల్లులు మంజూరు చేయాలని బలిజపేట మండలం బాడుగ పేట గ్రామానికి చెందిన వై.అప్పల నాయుడు దరఖాస్తు చేసుకున్నారు.

మండలంలోని చిన్న బొండుపల్లి గ్రామానికి చెందిన బి.చిన్నమ్మ దివ్యాంగురాలైన తనకు మూడు చక్రాల సైకిలు మంజూరు చేయాలని కోరారు.

పాచిపెంట మండలం కునుబందవలస గ్రామం చెందిన ఎం.పార్వతి గత రెండు సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం తిరుగుతున్నామని కానీ ఎటువంటి ప్రయోజనం లేదని మాకు రేషన్ కార్డ్ ఇప్పించవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు.

మండలంలోని కొత్త బెలగాం చెందిన జి.శంకరావు, జి.నరసింహారావు పట్టా నెంబర్ 217 లో ఒక ఎకరా 49 సెంట్లు సాగుభూమి కలదు, మా భూమికి సాగు చేసినప్పుడు సామగ్రి తీసుకువెళ్లేందుకు, పిట్ సరఫరా చేసినప్పుడు తీవ్ర ఇబ్బందికి గురి చేయుచున్నారు వారి పైన చర్యలు తీసుకోవాల్సిందిగా దరఖాస్తు పెట్టుకున్నారు.

పాలకొండ మండలం యారకలయపురం గ్రామానికి చెందిన టి.త్రినాథ రావు గ్రామపంచాయతీ బిల్డింగ్ ను నిర్మించితిని సదరు ఆ బిల్డింగ్ యొక్క బిల్లులు చెల్లించకుండా ఆ బిల్డింగ్ యొక్క వర్క్ ఐడి నిలుపుదల చేసి ఉన్నారు ఆ వర్క్ ఐడిని మరల రియాక్టివ్ చేసి బిల్లులు చెల్లించవలసిందిగా కోరారు.

చినతేలుమండగూడ గ్రామం జియ్యమ్మవలస మండలానికి చెందిన ఎస్. గౌరీశ్వరావు వెలుగులో విలేజ్ అర్గనైజేషన్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నాను గత 2021 ఏప్రిల్ నుండి జీత భత్యాలు రానందున ఇప్పించాలని దరఖాస్తు అందజేశారు.

తురకనాయుడువలస గ్రామం జిఎం వలస మండలానికి చెందిన వాకాడ స్వామి నాయుడు గత 30 సంవత్సరాలుగా నా స్వాధీనంలో ఉన్న భూమి ఆన్లైన్లో సర్కారు వారి భూమిని చూపిస్తుంది అది మా పేరు మీద నట్ డివిజన్ చేయవలసిందిగా దరఖాస్తు అందజేశారు.

బంటువాని వలస గ్రామం పార్వతీపురం మండలం తోటపల్లి ప్రాజెక్ట్ నిర్వాహితులు పునర్వాస భాగంగా 18 సంవత్సరాలు నిండిన యువకునికి ఇల్లు పట్టా మంజూరు చేయాలని బంటు.సుధీర్ దరఖాస్తు చేసుకున్నారు.

సన్యాసినాయుడుపేట గ్రామం గరువుబిల్లి మండలం చెందిన బి.లక్ష్మీనాయుడు ఎస్.పైడురాజు కిడ్నీ సమస్యతో బాధపడుతున్నామని ప్రతి నెల డయాలసిస్ చేయించాలని దానికి సంబంధించిన మందులు కొనుగోలు చేసే స్తోమత మాకు లేదని ప్రభుత్వం నుంచి వచ్చే డయాలసిస్ పెన్షన్ అందడంలేనందున పింఛను మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.

అనంతరం వికలాంగురాలకు మూడు చక్రాల సైకిళ్ లను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తి సర్వేపల్లి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని నగర్ మేయర్ గోలగాని హరి వెంకట కుమారి కొనియాడారు. సోమవారం ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీ తో కలసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన రాజ నీతిజ్ఞుడే కాకుండా అత్యంత క్లిష్ట కాలంలో ప్రధానులకు మార్గ నిర్దేశం చేసేవారని పేర్కొన్నారు. 1962వ సంవత్సరం ఆయన పుట్టిన రోజున జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని, ఉపాధ్యాయ వృత్తి నుండి భారత ప్రథమ పౌరునిగా ఎదిగారని కొనియాడారు. ఆయనకు భారత ప్రభుత్వం భారత రత్న బిరుదు ఇచ్చిందని తెలిపారు. ఆయన అడుగుజాడలలో నేటి ఉపాధ్యాయులు నడవాలని, ఉపాధ్యాయులను బ్రహ్మతో పోల్చే గొప్ప సంప్రదాయం మన దేశంలోనే వుందని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుట ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ వై. శ్రీనివాస రావు, డిఇఓ శ్రీనివాస రావు, డిసిఆర్ ఫణిరాం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నతే ఆమె అంతిమ లక్ష్యం

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ఉత్తమ గురువుల ఎంపికలో భాగంగా పాచిపెంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, పార్వతీపురం మన్యం జిల్లా డివిఎవో డి. మంజుల వీణ ఉత్తమ ప్రిన్సిపల్ గా ఎంపికయ్యారు.ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ లో గణితశాస్త్రం జూనియర్ లెక్చరర్ గా పనిచేశారు. ప్రిన్సిపల్ గా సుదీర్ఘకాలం పాటు కొనసాగుతున్నారు.1999 ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈమె జూనియర్ లెక్చరర్ గా ఎంపికయ్యారు.శ్రీకాకుళం జిల్లా మందస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తొలిసారి జూనియర్ లెక్చరర్ గా విధులో చేరారు. అనంతరం విజయనగరం జిల్లా బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత శాస్త్ర అధ్యాపకురాలిగా సేవలందించారు. 2009 సంవత్సరంలో ప్రిన్సిపల్ గా పదోన్నతి పొందారు. కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈమె ప్రిన్సిపల్ గా తొలిసారి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం శ్రీకాకుళం జిల్లా పీరభద్రపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బదిలీపై ప్రిన్సిపల్ గా చేరారు.ఈమె హయాంలో 2012-2013 విద్యా సంవత్సరంలో పీరభద్రపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది.అనంతరం సాలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల కు బదిలీపై వెళ్లారు.జిల్లాలోనే అత్యధిక సంఖ్యలో ప్రవేశాలు పొందిన కళాశాలగా సాలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నిలిచింది.అధ్యాపకులు నుండి శాస్త్రీయ బద్ధమైన భోదన రాబట్టడంలో ఈమెది అందవేసిన చేయి.ఇంటర్ విద్య లో విద్యార్థుల ఉన్నతి ప్రధాన ఆశయంతో, కళాశాల అధ్యక్షురాలుగా ఈమె పరిపాలన సాగిస్తూ ఉంటారు.గొప్ప అడ్మినిస్ట్రేటర్ గా ఉన్నతాధికారుల వద్ద ఈమె గుర్తింపు పొందారు. కళాశాల నిర్వహణ, తరగతుల బోధన విషయంలో ముక్కుసూటిగా వ్యవహరిస్తూ... కళాశాల ప్రగతికి, పటిష్టతకు దోహదకారిగా నిలుస్తున్నారు. ఈమె ప్రిన్సిపల్ గా పనిచేసిన కళాశాలల్లో పలువురు విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలదొక్కుకున్నారు.జనరల్ తో పాటు వొకేషనల్ గ్రూపుల పటిష్టతకు పలు చర్యలు చేపట్టారు. గణనీయంగా ప్రవేశాల సంఖ్యను పెంచగలిగారు.ఇంటర్ విద్య ఫలితాల్లోనూ ఈమె పనిచేసిన కళాశాలలు ప్రగతి బాట పట్టాయి. కోవిడ్ సమయంలో ఆన్లైన్ తరగతులు పకడ్చుదిగా నిర్వహించి ఉన్నతాధికారుల ప్రశంశలు పొందారు. విద్యార్థులలో సేవా దృక్పథం కలిగించేలా.. జాతీయ సేవా పథకం కార్యక్రమాల అమలులో ఈమె ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన కళాశాలలు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాయి. రక్తదాన శిబిరాల నిర్వహణ, గ్రూపుల్లో ఎన్ ఎస్ ఎస్ శిబిరాల పటిష్ట నిర్వహణలో జిల్లా కలెక్టర్ ల నుండి ప్రశంసాపత్రాలు పొందారు. పలు మార్లు ఉత్తమ అధ్యాపకురాలుగా, ఉత్తమ ప్రిన్సిపాల్ గా అవార్డులు సొంతం చేసుకున్నారు.ఉమ్మడి విజయనగరం జిల్లాలో ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి గా పని చేశారు. ఇంటర్మీడియట్ విద్య నిర్వహిస్తున్న అన్ని కళాశాలల యాజమాన్యాలను సమన్వయం చేస్తూ, ఇంటర్ పరీక్షల నిర్వహణ లో తనదైన మార్క్ చాటుకున్నారు.ఎట్లాంటి తప్పిదాలు లేకుండా పరీక్షల నిర్వహణ ఈమె హయాంలో జరిగాయి. ప్రస్తుతం పాచిపెంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పని చేస్తున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా వృత్తి విద్యా శాఖ అధికారిణిగా కొనసాగుతున్నారు.డి వి ఈ వో గా బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లాలో 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు ప్రవేశాల సంఖ్య పెరిగేలా పకడ్చుదీ చర్యలు చేపట్టారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పట్ల విద్యార్థుల తల్లిదండ్రులను విశ్వాసం కలిగించేలా చొరవ చూపారు.ఇందులో భాగంగా పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించేలా క్యాంపైన్ కార్యక్రమం పార్వతీపురం మన్యం జిల్లాలో పూర్తిస్థాయిలో సాగేలా పర్యవేక్షణ గావించారు.ఇంటర్ కమీషనర్ సూచనలతో..ఈమె చేపట్టిన చర్యలతో 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇంటర్ లో ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరిగాయి.పుష్కరకాలం దాటి సమర్థవంతమైన ప్రిన్సిపల్ గా వ్యవహరిస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రగతికి,పటిష్టత కు పాటుపడుతున్న ఈమెకు జిల్లా స్థాయి ఉత్తమ ప్రిన్సిపల్ గా అవార్డు కు ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.జిల్లాకు చెందిన ప్రిన్సిపాల్ లు వై. నాగేశ్వరరావు,జె. రామారావు, ఎ. రాజు, పలువురు అధ్యాపకులు రవి,జిల్లా వృత్తి విద్యా శాఖ అధికారి గా వ్యవహరిస్తున్న డి. మంజుల వీణ కు అభినందనలు తెలియజేశారు.

బలపరీక్షలో నెగ్గిన సీఎం హేమంత్ సోరెన్ ప్రభుత్వం



రాంచీ: జార్ఖండ్ అసెంబ్లీలో సోమవారం బలపరీక్ష జరిగింది. సీఎం హేమంత్ సోరెన్ సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వం తన మెజారిటీని నిరూపించుకుంది. అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమైన వెంటనే సభలో విశ్వాసపరీక్ష తీర్మానాన్ని ప్రవేశపెట్టారు సోరెన్. అనంతరం దీనిపై కాసేపు చర్చ జరిగింది. ఆ తర్వాత నిర్వహించిన ఓటింగ్లో సోరెన్ ప్రభుత్వానికి అనుకూలంగా 48 ఓట్లు వచ్చాయి. ఓటింగ్‌కు ముందే బీజేపీ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.మొత్తం 81 అసెంబ్లీ స్థానాలున్న జార్ఖండ్‌లో మెజారిటీకి 42 సీట్లు అవసరం.విశ్వాస పరీక్ష సందర్భంగా బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు సోరెన్. కమలం పార్టీ ప్రతిరోజు ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకే ఆ పార్టీ పని చేస్తోందని మండిపడ్డారు. ఎన్నికల్లో గెలిచేందుకు గొడవలు సృష్టించి దేశంలో పౌర యుద్ధం తరహా పరిస్థితులు తీసుకురావాలని చూస్తోందని ధ్వజమెత్తారు. అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ కూడా జార్ఖండ్ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి తమ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నించారని సోరెన్ ఆరోపించారు. జార?ండ్‌లో యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు బీజేపీ ప్రయత్నాలేవీ ఫలించవని స్పష్టం చేశారు. ఆ పార్టీకి రాజకీయంగా తగిన రీతిలో బదులిస్తామన్నారు.

వాసవీ యూత్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

చోడవరం, (విశాఖ సమాచారమ్): వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కేసి గుప్తా పుట్టినరోజు సందర్భంగా వాసవీ వారోత్సవాలలో భాగంగా 5వ రోజు ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చోడవరంలో ఉపాధ్యాయులుగా ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నవారిని విశ్రాంతి ఉపాధ్యాయులను శ్రీ వాసవి అమ్మవారి దేవాలయంలో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా 30 మంది ఉపాధ్యాయులకు చోడవరం వాసవి యూత్ క్లబ్ సభ్యులు చిరు కానుకలు అందజేసి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ధన సేవకురాలు ఆధ్వర్యంలో స్త్రీలకు సంబంధించిన చట్టాల గురించి అవగాహన సదస్సు

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): కత్తెల గూడెం బర్నింగ్ టూల్స్ మందిరములో పిఠాపురం మండల పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పాస్టర్ అమ్మ ధేవసేవకురాలు సదస్సు జరిగింది ఈ కార్యక్రమానికి ఎం.సునీత జ్యోతి రాజు ఏలూరు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక సందేశం ఇచ్చారు ఈ సందర్భంగా సమావేశ నిర్వాహకులు కె రాణి ఓఫీర్ ఎపిఎ,డి. ప్రతిభా ఎక్జర్ సామ్యూల్,డి మరియా ఏసేపు మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు అణచివేయబడుతున్న పరిస్థితులను బట్టి స్త్రీల యొక్క ప్రాముఖ్యతను కుటుంబ వ్యవస్థ పరిస్థితులను మరియు సామాజిక బాధ్యత సామాజిక కార్యక్రమాలు మరియు స్త్రీలకు సంబంధించిన చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగిందని, ఇటువంటి సదస్సు ఎంతో ఉపయోగకరంగా ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సువార్త గాయకురాలు సునీత, పిఠాపురం నియోజకవర్గం నుండి సుమారు 200 మంది పాస్టర్ ధేవసేవకురాలు పాల్గొన్నారు.

గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బందికి ఏడాదికి కోటి 9లక్షల రూపాయలు ఖర్చు చేస్తోంది

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): మూడేళ్ల కాలంలో సుమారుగా 8వేళ మంది గ్రామ ప్రజానీకానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందచేసి కోట్లాది రూపాయలు కర్చు పెట్టింది.మీరంతా మరెంతో బాధ్యతా యుతంగా ప్రజలకు సేవలందించాలి- వాలంటీర్లకు, సచివాలయం ఉద్యోగులకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యేఅలజంగి జోగారావు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయం రాష్ట్రంలో ప్రతీ ఒక్క వెనుకబడిన కుటుంభం ఆర్థికంగా స్థిరవంతం కావాలని, అభివృద్ధి చెందాలనే లక్ష్యం మీ అందరిపై ఉందనే విశయం గ్రహించాలి.మన ప్రభుత్వంలో ప్రజల అవసరాలను, అర్హులను గుర్తించి నేరుగా వారి ఇంటికే సంక్షేమ పథకాలను అందచేస్తున్న తరుణంలో ప్రజలెవరూ మాకు ఇవి అందలేదు అనే ఫిర్యాదు తనకు అందరాదు, అందుకు పూర్తి బాధ్యత వాలంటీర్లు, సచివాలయం ఉద్యోగులపైనే కలదు. ఎమ్మెల్యే జోగారావు వాలంటీర్లు తమ తమ క్షేత్రర్ల పరిధిలో గల కుటుంబాల అర్హత మేరకు అన్ని సంక్షేమ పథకాలను నేరుగా వారి ఇంటికి అందచేసే పూర్తి బాధ్యత మీపై కలదు, ఎవరూ కూడా ప్రజలను పదే పదే సచివాలయం చుట్టూ తిప్పించి వారి సమయాన్ని వృధా చేయవద్దు - ఎమ్మెల్యే జోగారావువాలంటీర్లు అందరూ కూడా తమ క్షేత్రర్ల పరిధిలో గల కుటుంబాల అన్ని వివరాలను, ఆధారాలను తమకు ప్రభుత్వం ఇచ్చిన చరవాణిలలో భద్ర పరుచుకుని సంక్షేమ పథకాల కొరకు ధరకాస్తు చేసే సమయంలో వాటిని వినియోగించు కోవాలి అని అలా కాకుండా ప్రతీ సారీ ధ్రువపత్రాల నళుల్లు కోసం ప్రజలను ఇబ్బంది పెట్టకుండా చూడాలి అని వాలంటీర్లకు వారి బాధ్యతలను స్పష్టం చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం రూరల్: నర్సిపురం గ్రామంలో మధ్యాహ్న భోజన విరామం అనంతరం 3వ రోజున రెండవ పూటన ఎమ్మెల్యే సచివాలయం -1 వద్ద ప్రజా ప్రతినిదులు, అధికారులు, నాయకులు సమక్షంలో వాలంటీర్లు, సచివాలయం ఉద్యోగులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. 3 రోజుల పాటు చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్న వాటి పరిష్కారం కొరకు చర్చించి దిశా నిర్దేశనం చేయడం జరిగినది. ప్రభుత్వ ఆశయాన్ని, లక్ష్యాన్ని సాధించడానికి మీరంతా వారదులుగా నిలవాలి అని, మీ పిధుల నిర్వహణ విసయంలో ఏటువంటి ఆలసత్వం వహించినా ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు. ప్రభుత్వం మీ పై ఎంత నమ్మకంగా ఉంద్ మీరంతా కూడా అంతే బాధ్యతతో ప్రజలకు సేవలు అందివ్వాలి అని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పెద్ద యెత్తున ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): నర్సిపురం సచివాలయం-1 పరిధిలో 3వ రోజున గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలను కలుసుకుని వారు పొందిన సంక్షేమ పథకాలను మరొకసారి గుర్తుచేస్తూ ప్రజల వద్ద నుంచి పెద్ద యెత్తున ఆశీర్వాదములు తీసుకుంటున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావుపార్వతీపురం రూరల్: పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామంలో ఎమ్మెల్యే శ్రీ అలజంగి జోగారావు సారథ్యంలో మొన్న ప్రారంభం అయిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఈరోజు కూడా కొనసాగడం జరిగినది. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామం వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ఘనంగా స్వాగతం పలికి పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు నాయకులు, అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లతో కలిసి గ్రామం ఆరంభంలో గల బంగారయ్య కాలనీ వద్ద నుంచి గడప గడపకు కార్యక్రమం ప్రారంభించి ప్రతీ గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వం వారికి అందచేసిన సహాయాన్ని వివరిస్తూ ప్రతీ ఒక్కరూ కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ సీఎం గా గెలిపించుకోవాలని అందుకు మీ అందరి ఆశీర్వాదములు కావాలి అని ఎమ్మెల్యే ప్రజలను కోరడం జరిగినది. అలానే అర్హత కలిగి ఏమైనా సంక్షేమ పథకాలను పొందలేక పోతున్న వారి వివరాలను అడిగి తెలుసుకుని వారికి అర్హత మేరకు సంక్షేమ పథకాలు అందేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల ఎంపీపీ మజ్జి శోభారాణి, మండల జెడ్పీటీసీ బలగ రెవతమ్మ, ఏఎంసి వైర్ పర్సన్ ఏం భాగ్యశ్రీ, వైస్ ఎంపీపీలు సిద్ద జగన్నాధ రావు, పూడి శంకరరావు, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, మండల అధికారులు ఎంపిడిఓ, ఆర్ డబల్యుఎస్ డిఈ, ఏపిఓ, ఏపిఎం, హౌసింగ్ ఏఈ, ఇతర అధికారులు, గ్రామ సర్పంచ్ సిహెచ్ బంగారమ్మ, ఏపిసియేస్ చైర్మన్ తెల్లి రామస్వామి, ఎక్స్ సర్పంచ్ కే సత్యనారాయణ, గ్రామ వైసీపీ సీనియర్ నాయకులు వెంపలి గురురాజు, ఎస్ వెంకట నాయుడు, బి వెంకటరమణ, రెడ్డి అప్పలస్వామి, కే సంజీవ్, వి జూషణా, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, స్టేట్ డైరెక్టర్లు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్వాడీ పిల్లలకు పలక పుస్తకాలు అందజేత

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 9 వ వార్డు హనుమంతవాక, క్రాంతి నగర్ అంగన్వాడి లో బొచ్చుపద్మ చారిటబుల్ ట్రస్ట్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి చేతుల మీదుగా పిల్లలకు పలకలు, పుస్తకాలు అంగన్వాడి కి ఒక గ్యాస్ స్టవ్ అందజేశారు . ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ రాజశేఖర్ ట్రస్ట్ ఫౌండర్ బొచ్చు దేవుడు, అంగనవాడి టీచర్ వై . కృష్ణవేణి, 10 వ వార్డు వైసీపీ అధ్యక్షులు పతివాడ కనకరాజు ,అప్పలనాయుడు కె. ఆర్ .వి. ప్రసాద్ పాల్గొన్నారు.

స్పందన సమస్యలు పునరావృతం కాకూడదు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలలో సమస్యలు పునరావృతం కాకూడదని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆమె ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని సమస్యల పై తరచూ ఫిర్యాదులు వస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, అటువంటివి జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కేవలం జవాబు మాత్రమే ఈయకుండా అందుకు గల కారణాలను కూడా విశ్లేషించి నట్లయితే మరల అటువంటి సమస్య రాదని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి పి. వెంకటరమణ కూడా అర్జీలను స్వీకరించారు. వికలాంగుల వద్దకు వెళ్లి వారి నేలను గెలుచుకొని అర్జీలను స్వీకరించారు.

ఘనంగా ఆదర్శనగర్ టీచర్స్ కాలనీ లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 2వ వార్డు ఆదర్శనగర్ టీచర్స్ కాలనీ లో బీజేపీ 1,2 వార్డు అధ్యక్షులు శిరపు రామలక్ష్మి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5 సర్వేపల్లి రాధా కృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఆదర్శనగర్ టీచర్స్ కాలనీ లో ముందుగా డా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు ఆదర్శనగర్ టీచర్స్ కాలనీ లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు పండిట్, గెజిటెడ్ H. M రిటైర్డ్ బులుసు వెంకటేశ్వర్లు మరియు వారి సతీమణికి దూస్రాలువ కప్పి పూల మాలవేసి సత్కరించి వారికి పండ్లు మరియు జ్ఞాపిక అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ అధ్యక్షులుశిరపు రామలక్ష్మి మాట్లాడుతూ బులుసు వెంకటేశ్వర్లు గారి స్వస్థలం తూర్పు గోదావరి జిల్లా. బాషా ప్రవీణ తెలుగు పండిత్ M.A విద్యను అభ్యసించి మన తగరపువలసలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో పని చేసారు. ఇక్కడే స్థిరనివాసం ఏర్పరుచుకుని ఎంతో మంది బాల బాలికలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. ప్రధానోపాధ్యాయులుగా గెజిటెడ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ఎన్నో పద్యాలు, కథలు, డైలీ సీరియల్స్, మంత్లీ సీరియల్స్, కవితలు, గేయాలు పాటలు ఇలా ఎన్నో రాసారు.విశాఖపట్నం, విజయనగరం లాంటి జిల్లాల్లోనే కాకుండా 2020సం లో అమెరికా లో సిరికోన ఉత్తమ కావ్య పురస్కారం అందుకున్నారు. అలాగే ఎంతో మంది బాలలకు, యువతరానికి పద్య రచనలో శిక్షణ ఇచ్చారు. అలాగే భువన విజయం లో పెద్దన్న పాత్ర 22 ప్రదర్శనలు ఇచ్చారు. వీరికి "మధుర కవి" అన్న బిరుదు కలదు కూడా కలదు అన్నారు సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం రోజు గౌరవ బులుసు వెంకటేశ్వర్లు మరియు వారి సతీమణిని సన్మానించటం మా మా పూర్వ జన్మ సుకృతం అంటూ వారికి పాదా భివందనం చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో జనరల్ సెక్రటరీ కవిత, సీనియర్ నాయకులు తోనాంగిరాము కరుణ మంగవేణి సుబ్రహ్మణ్యం నర్సుబాయి వెంకటరెడ్డి పవన్ భార్గవ్ చైతన్య తదితరులు పాల్గొన్నారు. బీజేపీ 1,2 వార్డు అధ్యక్షులు శిరపు రామలక్ష్మి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు ఆదర్శనగర్ టీచర్స్ కాలనీ లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు పండిట్, గెజిటెడ్ హెచ్ఎం రిటైర్డ్ ఐనటువంటి బులుసు వెంకటేశ్వర్లు మరియు వారి సతీమణి గారికి దూస్రాలువ కప్పి పూల మాలవేసి సత్కరించి వారికి పండ్లు మరియు జ్ఞాపిక అందజేయటం జరిగింది.

కార్యక్రమం లో బీజేపీ అధ్యక్షులుశిరపు రామలక్ష్మి మాట్లాడుతూ బులుసు వెంకటేశ్వర్లు స్వస్థలం తూర్పు గోదావరి జిల్లా. బాషా ప్రవీణ తెలుగు పండిత్ M.A విద్యను అభ్యసించి మన తగరపువలసలో జిల్లా పరిషద్ హై స్కూల్ లో పని చేసారు. ఇక్కడే స్థిరనివాసం ఏర్పరుచుకుని ఎంతో మంది బాల బాలికలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. ప్రధానోపాధ్యాయులు గా గెజిటెడ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ఎన్నో పద్యాలు, కథలు, డైలీ సీరియల్స్, మంత్లీ సీరియల్స్, కవితలు, గేయాలు పాటలు ఇలా ఎన్నో రాసారు. అలాగే ఎంతో మంది బాలలకు, యువతరానికి పద్య రచనలో శిక్షణ ఇచ్చారు. సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం రోజు గౌరవ బులుసు వెంకటేశ్వర్లు మరియు వారి సతీమణి గారిని సన్మానించటం మా మా పూర్వ జన్మ సుకృతం అంటూ వారికి పాదా భివందనం చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో జనరల్ సెక్రటరీ కవిత, సీనియర్ నాయకులు తోనాంగిరాము కరుణ మంగవేణి సుబ్రహ్మణ్యం నర్సుబాయి వెంకటరెడ్డి పవన్ భార్గవ్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఉపాధ్యాయుడుగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు పొందిన మహాలక్ష్మి నాయుడు

రావికమతం, (విశాఖ సమాచారమ్): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రావికమతం మండలంలో దివ్యాంగ విద్యార్థులకు అందిస్తున్న విశేష సేవలకు గాను అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష్, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ భీశెట్టి సత్యవతి గారు, అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి బి. లింగేశ్వరరెడ్డి గారి చేతుల మీదుగా అనకాపల్లి జిల్లా ఉత్తమ స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయుడుగా అవార్డును రావికమతం మండలం మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడుకు అందజేశారు.

మహాలక్ష్మి నాయుడు మండలంలో ప్రత్యేక ఉపాధ్యాయుడుగా జాయిన్ అయిన దగ్గర నుండి దివ్యాంగ విద్యార్థులకు అనేక రకాల సేవలు సదుపాయాలను అందించడమే కాకుండా దాతల ద్వారా దివ్యాంగ విద్యార్థులకు అవసరమయ్యే వస్తుసామగ్రిని అందించడం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగులకు అవసరమయ్యే అన్ని రకాల సేవలు సదుపాయాలను కల్పించడం , వారికి అవసరమైన వీల్ చైర్లు, ట్రై సైకిల్స్ ,వినికిడి యంత్రాలు వంటి ఉపకరణాలు అందించడం, దివ్యాంగ విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించడం,నేషనల్ స్కాలర్షిప్ కు అప్లై చేసి వారికి వచ్చేటట్టు చేయడం అలాగే జిల్లా విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారితో సమస్యయం చేసుకొని పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ చదివే దివ్యాంగ విద్యార్థులకు అవసరమయ్యే లాప్టాప్ లను ఉచితంగా అందించడం, బుద్ధిమాంధ్యం గల పిల్లలకు జాతీయ సంస్థల ద్వారా ఏం.ఆర్ కిట్లను అందించడం వంటి విశేష సేవలను గుర్తించి ఈ సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రత్యేక ఉపాధ్యాయుడిగా ఎంపిక చేయడం జరిగింది.

మహాలక్ష్మి నాయుడు ఉత్తమ ప్రత్యేక ఉపాధ్యాయుడిగా అవార్డుకి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి మరియు పాఠశాల సిబ్బంది మండలంలో గల దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

భక్తులను అలరించిన అన్నమయ్య కీర్తనలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వినాయక నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా ఆదివారం అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి క్యాంపు కార్యాలయం వద్ద వినాయక మండపం వద్ద వాగ్గేయ వరదాయని సంస్థ వ్యవస్థాపకుడు తిమ్మాపాత్రుడుచక్రవర్తి ఆధ్వర్యంలో వాగ్గేయ వరదయ్యని బృందం చే అన్నమాచార్య కీర్తనలు కార్యక్రమం జరిగింది. కార్యక్రమం ఆద్యంతం అన్నమయ్య కీర్తనలు భక్తులను భక్తి సాగరంలో ముంచేత్తాయి. ఈ కార్యక్రమంలో వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కె విష్ణుమూర్తి పాల్గొని వాగ్గేయ వరదాయని బృందాన్ని సత్కరించారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని, గవరపాలెం వి. వి. రమణ రైతు భారతి ఆడిటోరియంలో సోమవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్ కార్యక్రమాన్ని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కు ఉపాధ్యాయ వృత్తి అంటే ఎంతో ఇష్టమని విద్యార్థులకు కూడా ఆయన అంటే ఎంతో గౌరవమని అన్నారు. ఆయనలాగ ఉపాధ్యాలులు కూడా విద్యార్థులను ఉన్నతమైన విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు.

ఈ కళాశాల 1991 లో స్థాపించిన దగ్గర నుండి ఎంతోమంది విద్యార్థులకు భవిష్యత్తును, రాష్ట్ర స్థాయిలో ఎన్నో ర్యాంకులు సాధించిందని అన్నారు. ఈ కళాశాల విద్యార్థులు వినయ విధేయతలకు పెట్టింది పేరు అని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కొరిబిల్లి అప్పలనాయుడు , కొణతాల జగదీష్, కొణతాల శ్రీధర్ మాన్టర్, దాడి సత్యనారాయణ బి జగదీష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 134వ జయంతి తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా పార్లమెంట్ కార్యాలయంలో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాధాకృష్ణ చిత్రపటానికి మాజీ శాసనమండలి సభ్యులు అనకాపల్లి పార్లమెంటు అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పూలమాలవేసి జయంతి వేడుకలు నిర్వహించారు. నాగ జగదీష్ మాట్లాడుతూ 1949 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ సోవియట్ యూనియన్ రాయబారిగా నియమితులయ్యారని సోవియట్ యూనియన్ తో బలమైన సంబంధానికి పునాది వేశారని 1952లో భారతదేశానికి మొదట ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారని 1954లో భారతరత్న అవార్డుతో సత్కరించారని అంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా పనిచేశారని అందరికీ ఆదర్శంగా నిలిచారని సెప్టెంబర్ 5వ తేదీన టీచర్స్ డే గా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రకటించి అతని స్మరించుకునే విధంగా అతని ఆశయ సాధన కోసం యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొణతాల వెంకటరావు ధనాల విష్ణు చౌదరి సురే సతీష్ బోడి వెంకటరావు మల్ల గణేష్ బొడ్డేడ మురళి డి వి వి అప్పారావు విల్లూరి రమణబాబు దాడి కోటి కొణతాల బాల కొణతాల వెంకట కోటేశ్వరరావు రేబాక ఈశ్వర అప్పారావు జామి రాజు బుద్ధ భువనేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 12 వ వార్డు నెహ్రూనగర్‌లో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, ఉపాధ్యాయుల దినోత్సవం కార్యక్రమానికి వైసీపీ వార్డు అధ్యక్షులు కన్నేటి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ అక్క రమాని రోహిణి రామన్ పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్వేపల్లి రాధాకృష్ణ గొప్పతనాన్ని గురించి మాట్లాడారు. అనంతరం చిన్నపిల్లలకు మిఠాయి పంచిపెట్టారు . ఈ కార్యక్రమంలో వార్డు వైసీపీ అధ్యక్షులు కన్నేటి సుబ్బారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ ప్రధానకార్యదర్శి సత్తిమందా రెడ్డి , వైసీపి నాయకులు ఈగల బుజ్జి , అర్జున్ ,మోహన్ , సంతోష్ , మైనార్టీట హుస్సేన్ పాల్గొన్నారు .

ఘనంగా నూకాంబికా అమ్మవారి పంచలోహ విగ్రహానికి పూత కార్యక్రమం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి పట్టణంలో వేంచేసియున్న మహా భువనేశ్వరి, అనఘా త్రిశక్తి స్వరూపిణి శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం పునరుద్ధరణలో భాగంగా నూతనంగా దేవాలయంలో ప్రతిష్టించేందుకు వైకాపా నాయకుడు దాడి జయవీర్ పర్యవేక్షణలో విగ్రహ దాత దాడి జోగేంద్ర నాయుడు దంపతులు ఆర్థిక సహకారంతో ఆలయ మండపంలో తమిళనాడు రాష్ట్రం కుంభకోణం ప్రాంతానికి చెందిన శిల్పులతో 3 అడుగుల ఎత్తు, 400 కేజీలతో నూతనంగా తయారు అగుచున్న శ్రీ నూకాంబిక అమ్మవారు పంచలోహ విగ్రహానికి (బంగారం, వెండి, రాగి, ఇత్తడి, సత్తు లోహాలతో) పూత కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. విగ్రహం కొరకు పంచలోహాలను దాడి జయ వీర్ దంపతులు, దాడి జోగేంద్ర నాయుడు దంపతులు పంచ లోహాలను వేసి అమ్మవారి ఉత్సవ విగ్రహం పూ త ప్రారంభించారు. ముందుగామాజీ మంత్రి దాడి వీరభద్ర రావు సతీమణి పద్మావతి ప్రత్యేక పూజలు నిర్వహించారు .కార్పొరేటర్లు కొణతాల నీలిమ భాస్కర్, పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు దంపతులు, ఆలయ ఈవో బుద్ధ లక్ష్మి నాగేష్ పూజలో పాల్గొన్నారు. పట్టణంలోని పలువురు భక్తులు పంచలో విగ్రహానికి వారు శక్తి మేరకు బంగారం, వెండి, రాగి లోహాలను అగ్నిలో సమర్పించుకున్నారు. సహప్రాధిక దేవాలయాలు ప్రతిష్టాపకులు రేబేటి శ్రీరామచార్యులు వారి ఆధ్వర్యంలోవారి కుమార్లు రేబేటి గోప అప్పలచార్యులు నిర్వహణలో.. వేద మంత్రోచ్చరణాల తో అత్యంత వైభవముగ నిర్వహించారు

టీడీపీ సభ్యత్వం కార్డులు అందజేత

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 9వ వార్డు విశాలాక్షి నగర్ పోలీస్ పోలీస్ క్వార్టర్స్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు, ఓటర్ వెరిఫికేషన్, ఓటర్ నమోదు, ఓటర్ షిఫ్టింగ్ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ సెల్ అధ్యక్షులు, 9 వ వార్డు ఇంచార్జ్ బుడిమూరి గోవింద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొన్నారు. అనంతరం స్థానికులకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేయించి సభ్యత్వం కార్డులను అందజేశారు. అలాగే ఓటు హక్కు లేనివారు ఖచ్చితంగా ఓటును నమోదు చేసుకోవలని ప్రభుత్వల తలరాతలు మార్చే అయుధం ఓటు రూపం లో ప్రతి ఒక్కరి చేతిలో ఉన్నాదని ఈ ఓటు హక్కును వినియోగించుకోవటం మనందరి బాధ్యత అని తెలియజేసారు. అలాగేతెలుగుదేశం పార్టీ సభ్యత్వ తీసుకోవడంతో పాటు రెండు లక్షల రూపాయిలు ప్రమాద భీమా వర్తిస్తుందని దురదృష్టవశతు ప్రమాదానికి గురి ఐతే నామిని కి రెండు లక్షల రూపాయిలు అందుతాయని ఈ సొమ్ము మన కుటుంబానికి ఆసరాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమం 9 వ నాయకులు వార్డు ప్రధాన కార్యదర్శి గెడ్డవలస వెంకటరావు, తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జి బాదరు బాలరాజు, వార్డు ఉపాధ్యక్షులు చిన్నారావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి రామాచల్,విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి నల్ల ఈశ్వర రావు, పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి బతానా రాంబాబు, 9 వ వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షులు పకీర్, శ్రీమన్నారాయణ, చంటి రాజు, పెద్దకాపురి శ్రీను గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్ర అరాచక పాలనపై బిజెపి నిరంతర పోరాటం

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అరాచక పాలన పై నిరంతర పోరాటం చేస్తామని పార్వతీపురం మన్యం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో బిజెపి నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ చేస్తున్న తప్పిదాలను కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వీధి సమావేశాల్లోనే చెపడతామన్నారు. కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించే ఈ విధంగా కార్యాచరణ చేపట్టే అవగాహన కల్పిస్తామన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి అన్ని మార్గాల నుంచి ప్రయాణం చేపడుతున్నామన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని దానికి మూలకారణం వీధి సమావేశాలే మూల స్తంభం అన్నారు. తమ వాణిని వినిపించి ప్రజలకు చేరువ అవుతాము అని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్సీ అభ్యర్థుల లో గుర్తు ఇస్తామన్నారు. అలాగే గ్రాడ్యుయేట్స్ ఎవరైతే ఓటు హక్కు కలగకుండా ఉన్నారు వారిని భారతీయ జనతా పార్టీ కలిసుందాం చేస్తామన్నారు. వారికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణు గోపాలం మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఈ రాష్ట్రానికి సుమారు 10 వేల కోట్లు అందజేసిందని తెలియజేశారు. అలాగే పి ఎం ఏ వై కింద సుమారు 21 లక్షల గృహ నిర్మాణాలు చేపట్టిందన్నారు. ఇందు కోసం 32 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అయినప్పటికీ కూడా కనీసం ఆరు లక్షల గృహాలు కూడా నిర్మాణం పూర్తి అవలేదు అన్నారు. అలాగే జల జీవన్ మిషన్ కింద 3200 కోట్లు మంజూరు చేసినట్టు కూడా ఎక్కడ ఇంటి కులాయి కూడా ఎంత వరకు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు మోదీ వచ్చిన తర్వాత 8కోట్ల మందికి ఇంటి కొళాయిలు ఇచ్చారన్నారు. కరోనా సమయంలో ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయేలా 10 70 కోట్ల వ్యాక్సిన్ ఇప్పించ వున్నాను. గరీబ్ కళ్యాణ్ యోజన కింద మూడు లక్షల 40 కోట్లు బియ్యాన్ని మంజూరు చేశారన్నారు. అందులో మన రాష్ట్రానికి 20 లక్షల టన్నులు బియ్యాన్ని రేషన్ డిపోల ద్వారా పంపిణీ చేశారన్నారు. నేషనల్ హైవే లో మంజూరు చేశారు అన్నారు. ఉచితంగా ఉజ్వల్ స్కీం కనెక్షన్లు ఇచ్చారన్నారు. పెండింగ్లో ఉన్న 10 లక్షల ఉద్యోగాల్లో భర్తీ చేశారని తెలియజేశారు. ప్రస్తుత ప్రభుత్వ నాయకులు మాట తప్పం మడమ తిప్పని కనీస ఏమీ చేయలేక పోయారు అన్నాను. ఈ వీధి గ్రామ సభ ద్వారా 2024లో ఖచ్చితంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో విజయం సాధిస్తుందనే జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంటరీ నియోజకవర్గ నాయకులు నిమ్మక జయరాజ్, బిజెపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏయూ ఆచార్యులకు బెస్ట్ అకడమీషియన్ అవార్డుల ప్రదానం

సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏయూ ఆర్ట్స్ కళాశాల వద్దనున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. సర్వేపల్లి నడయాడిన పుణ్య భూమిగా ఏయూ నిలుస్తుందన్నారు.

ఏయూ సెనేట్ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐదుగురు అచార్యులకు బెస్ట్ అకడమీషియన్ అవార్డులను అందజేశారు. న్యాయ కళాశాల నంచి ఆచార్య వి.విజయలక్ష్మి, ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఆచార్య కె.రమా సుధ, ఫార్మశీ కళాశాల నుంచి ఆచార్య ఏ.క్రిష్ణ మంజరి పవార్, సైన్స్ కళాశాల నుంచి ఆచార్య పి.శ్యామల, ఆర్ట్స్ కళాశాల నుంచి ఆచార్య టి.పారోన్‌రాజులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ బెస్ట్ అకడమీషియన్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ అవార్డులు మనపై మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. జాతీయ స్థాయిలో ఏయూ రిజిస్ట్రార్ అచార్య వి.కృష్ణ మోహన్ అవార్డును సాధించడం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆచార్య కె.సమత, ఆచార్య సి.ఎస్.వి సత్యనారాయణ రెడ్డి, ఆచార్య కె.ఈశ్వర్ కుమార్‌లు అవార్డులను సాధించడం గర్వకారణమన్నారు. విద్యార్థులను నిరంతరం అభ్యాసకులుగా మార్చాలని సూచించారు. క్రమశిక్షణ విద్యలో భాగమన్నారు. నిరంతరం కష్టించే తత్వం కలిగి ఉండాలన్నారు. రిజిస్ట్రార్ అచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమానికి అచార్యులు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ అచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, అచార్య పేరి శ్రీనివాస రావు, అచార్య వై.రాజేంద్ర ప్రసాద్, అచార్య ఎస్.కె భట్టి, అకడమిక్ డీన్ అచార్య ఎన్.కిషోర్ బాబు, డీన్‌లు, అధికారులు, అచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ కంచి మహాస్వామి పీఠారోహణ శతాబ్ది ట్రస్ట్ వాల" దేవుని స్వరం" గ్రంథావిష్కరణ

చాగంటి కోటేశ్వరరావు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): నడిచే దేవుడిగా ప్రసిద్ధిగాంచిన కాంచి కామకోటి పీఠ మహాస్వామి చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారి జీవితకాలంలో చేసిన దివ్య మహోపన్యాసములు ను, ఐదువేల పేజీలతో ఏడు సంపుటములుగా తెలుగులో అనువదించి "దేవుని స్వరం" అను పేర ముద్రించి హైందవ భక్తులకు అందజేస్తున్నామని ఆకొండి లక్ష్మి స్మారక గోశాల అధినేత ఉపన్యాస చక్రవర్తి చాగంటి కోటేశ్వరరావు విలేకరుల సమావేశంలో అన్నారు. దీనిని ఆంగ్లంలో వాయిస్ ఆఫ్ గాడ్ గా ముద్రించడం జరిగిందని దానిని తెలుగులో దేవుని స్వరంగా అనువదించి భక్తులకు అందుబాటులోకి ఇస్తున్నామని అన్నారు. ఆగస్ట్ ఏడవ తేదీ బుధవారం సాయంత్రం చాగంటి వారి గోశాలలో డా. సమీర్ శర్మ ఐఏఎస్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వారి చేతుల మీదుగా గ్రంథావిష్కరణ జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రంథమును నగరవీధుల్లో ఊరేగించుట అనంతరం గ్రంథావిష్కరణ అనంతరం ప్రస్తుత కంచి కామకోటి పీఠాధిపతులు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి అనుగ్రహ భాషణం ఉంటుందని ఈ సందర్భంగా భక్తులందరూ వచ్చి స్వామివారి ఆశిస్సులు తీసుకొని కార్యక్రమమును జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నారు. గత కొంతకాలంగా కాకినాడలో ప్రస్తుత పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామి చేస్తున్న చాతుర్మాస దీక్ష ఈ నెల పదవ తేదీన ముగింపుకు వస్తుందని, ఆ రోజు వారు కాకినాడ నుండి వెళ్ళిపోతారని అన్నారు.ఈ సమావేశంలో చాగంటి కోటేశ్వరరావు తో పాటు కామకోటీ పీఠం ప్రతినిధి చల్లా విశ్వనాథ శాస్త్రి, గోశాల ప్రతినిధి ఓక్కలంక రామకృష్ణ పాల్గొని "దేవుని స్వరం" గ్రంథము గురించిన విశేషాలు తెలిపారు.

లక్కీ డ్రాలో బైకును గెలుచుకున్న బ్రమరాంబ

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని చర్చ్ సెంటర్ నందు నూతనంగా ప్రారంభించిన బిగ్ సి మొబైల్ షోరూం నందు ప్రారంభోత్సవ ఆఫర్ సందర్భంగా మొదటి పది రోజులకు గాను ప్రతి మొబైల్ కొనుగోలుదారులకు ఆకర్షణీయమైన బహుమతితో పాటు ఒక లక్కీ కూపన్ ఇవ్వడం జరిగిందని, ఈ పదవరోజు లక్కీ డ్రా లో భాగంగా బిగ్ సి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అధ్యర్యంలో కూపన్ తియ్యగా పిఠాపురం పట్టణం కు చెందిన బి బ్రమరాంబ అను వారికి బజాజ్ ప్లాటినా బైక్ గెలుపొందారని తెలియజేశారు, ఈ సందర్భంగా విజేత భ్రమరాంబ మాట్లాడుతూ షో రూమ్ నందు మొబైల్ కొనుగోలుపై మాకు ఉచితంగా ఎక్స్ సిరీస్ ఇవ్వడం జరిగిందని దానితోపాటు లక్కీ కోపన్ ఇచ్చారని ఈరోజు డ్రాలో మేము బజాజ్ ప్లాటినా బైక్ గెలుపొందామని షోరూం వారు తెలియజేయడం చాలా ఆనందంగా ఉందని మా ఆనందానికి అవధులు లేవని ఆమె అన్నారు, ఈ సందర్భంగా బిగ్ సి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కె రవికుమార్ మాట్లాడుతూ మా షోరూం నందు కొనుగోలు చేసిన ప్రతి మొబైల్ పై తగ్గింపు ధరలకే కాకుండా అనేక ఆకర్షణీయమైన బహుమతులతో పాటు లక్కీ డ్రాలో అనేక బహుమతులు గెలుచుకునే అవకాశం ఉంటుందని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు, కార్యక్రమంలో బిగ్ సి ఏఎస్ఎం సయ్యద్ అప్రోజ్ షోరూమ్ మేనేజర్ శివాజి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): విద్యార్థులకు దిశ నిర్దేశం చేసేది ఉపాధ్యాయులేనని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి అన్నారు. సోమవారం స్థానిక రింగ్ రోడ్ లోనున్న పెంటకోట కన్వెన్షన్ హాల్లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తిలో విద్యాలోకానికి ఎంతో ఉన్నతమైన సేవలు అందించడంతోపాటు దేశ రాష్ట్రపతిగా సమున్నతమైన స్థానాన్ని అధిష్టించి దేశానికి ఎనలేని సేవలు చేశారని ఆమె కొనియాడారు. యువత రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షణ గల భావి పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు అన్నారు. అటువంటి ఉపాధ్యాయులను సత్కరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఆయన అన్నారు. అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు మాట్లాడుతూ తను కూడా కొంతకాలం ఉపాధ్యాయునిగా పనిచేశానని సమాజంలో ఉపాధ్యాయునికి ఒక ప్రత్యేకమైన గౌరవం ఉంటుందని అన్నారు. తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయునికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంటుందని అది మరువలేనిదని ఆయన అన్నారు. ఎంత ఉన్నతమైన పదవులలో ఉన్న వారైనా ఒక గురువు దగ్గర పాఠాలు నేర్చుకుని ఎదిగినవారమనే వాస్తవాన్ని మరచిపోరు అన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఎంపీ సత్యవతి కలెక్టర్ రవి సుభాష్ సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లాలోని విద్యాశాఖ అధికారులను ,ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపీ సత్యవతి కలెక్టర్ రవి సుభాష్ శాలువలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బివి సత్యవతి, జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు గురు సాంప్రదాయాన్ని అనుసరించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రోటరీ క్లబ్ విశాఖ పార్టు సిటీ మరియు పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా గురుపూజ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించినాము గురు స్థానంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన ఆచార్య పి శాంతమ్మ, ఆచార్య వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి , విక్రాంత ప్రధాన ఉపాధ్యాయుడు ఉపాధ్యాయుల కృష్ణ మూర్తిలను సాంప్రదాయ రీతిలో పాద పూజ నిర్వహించి ఘనంగా సత్కరించి గురు ఆశిస్సులను పొందడమైనది ఈ సందర్భంగా ఆచార్య వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి ప్రసంగిస్తూ ఈ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ గురు సాంప్రదాయాన్ని అనుసరించాలన్నారు.. ఆచార్య పి శాంతమ్మ మాట్లాడుతూ కనుమరుగు అవుతున్న సంస్కృత భాషని హార్ద సంస్కృతిని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు ఉపాధ్యాయుల కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ గురుభక్తి కలిగి ఉండాలన్నారు రోటరీ విశాఖ అధ్యక్షులు, పి ఆర్ ఎస్ ఐ దక్షిణ భారత ఉపాధ్యక్షులు యు సుబ్రమణ్య శర్మ, రోటరీ క్లబ్ విశాఖ పార్టు సిటి కార్యదర్శి సుధీర్ చౌదరి, కోశాధికారి కళాధర్ రాజు, క్లబ్ పూర్వ అధ్యక్షులు డి వి వర్మ, పి ఆర్ ఎస్ ఐ విశాఖ శాఖ సభ్యులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, రమణమూర్తి, కాకర్ల పూడి అప్పల రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానం

అతిథులకు.... ప్రతినిధులకు...

స్వాగతం... సుస్వాగతం.

ప్రియమైన రచయితల సాహిత్య సంక్షేమ సంఘం
రిజిస్టర్డ్ నెం. 282/2019
నిర్వహణలో
జాతీయస్థాయి
సాహిత్య సంబరాలు
9,10,11 SEPTEMBER 2022
సింహాచలం, విశాఖపట్నం

తేది : సెప్టెంబర్ 9,10,11 (శుక్ర, శని, ఆదివారాలు)
సమయం : ఉదయం 9 గం నుంచి రాత్రి 9 గం వరకు
వేదిక : శ్రీస్వామి కళ్యాణ మండపం, ప్రియాగార్డెన్స్, సింహాచలం, విశాఖపట్నం.

విశాఖ ప్రియమైన రచయితల సాహిత్య సంక్షేమ సంఘం
(రిజిస్టర్డ్ నెం: 282/2019)
డోర్ నెం: 7-50, శ్రీసాయి నిలయం,
సింహాచలం, విశాఖపట్నం-530028
సెల్ నెం: 9951171696,7989725052

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.